నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
1 ఫిబ్రవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల







# రాష్ట్ర ప్రజల కోసం...
# చంద్రబాబు జీవితం

ప్రజలకు చంద్రబాబును దూరం చేయాలని వైకాపా కుట్రలు
కుట్రలో భాగంగానే చంద్రబాబు అక్రమ అరెస్టు
మీ ప్రేమాభిమానాలే చంద్రబాబుకు శ్రీరామరక్ష
కార్యకర్తలనుద్దేశించి మాట్లాడిన నారా భువనేశ్వరి
ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి'
నారా భువనేశ్వరికి అపూర్వ స్వాగతం - జననీరాజం
భారీగా తరలివచ్చి అభిమానాన్ని చాటిన మహిళలు
దర్శి, కొండపి, కందుకూరులో మృతుల కుటుంబాలకు పరామర్శ
టిడిపితో మిమ్మల్ని ఏ శక్తి దూరం చేయలేదు
కందుకూరులో బస - గురువారం గుడ్లూరులో పరామర్శలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో హృదయాలు కలత చెంది అశువులు బాసిన కుటుంబాలకు నేను ఉన్నానంటూ చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కొనసాగింది. జిల్లాలోని దర్శి, కొండపి, కందుకూరు నియోజక వర్గాల్లో మృతి చెందిన కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి భరోసా కల్పించారు. నారా భువనేశ్వరి పర్యటన



సందర్భంగా ఆమెకు అడుగడునా మహిళలు నీరాజనం పట్టారు.

కుటుంబాలను పరామర్శించిన అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. భువనేశ్వరి చేస్తున్న నిజం గెలవాలి కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు మహిళలు పెద్దఎత్తున బాధిత కుటుంబం వద్దకు చేరుకున్నారు. వారినుద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం చంద్రబాబు నిరంతరం తపించేవారు. ఆయన్ను ప్రజా జీవితానికి దూరం చేయాలని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నింది. ఈ కుట్రలో భాగంగానే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో

మిగతా 3లో



12 లో...

## గ్రామస్థాయిలో యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్, నగర మేయర్

## వారికి లేని బాధ నాకెందుకు: ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు ఎంపి అభ్యర్థి ఎవరైనా అభ్యంతరం లేదు
మిగిలిన నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లకు పట్టనది నాకెందుకు
బలమైన వ్యక్తి ఉంటేనే నియోజకవర్గాల్లో గెలుపు సాధ్యం
ఒంగోలు పార్లమెంట్ రీజనల్ కోఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

సూర్యప్రతినిధి, ఒంగోలు

నేను ఎందుకు చెడ్డవాడిని కావాలి.. వారికి లేని బాధ నాకెందుకు.. నా ఒంగోలు ప్రజలను చూసుకుంటా.. ఎవరికి ఎంపిగా ఇచ్చిన అభ్యంతరం లేదని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒంగోలు ఎంపి స్థానం మాగుంట ఇవ్వాలని బాలినేని పట్టుపట్టడం అందుకు అధిష్టానం ఇవ్వమని భీష్మించిన నేపథ్యంలో ఎమ్మెల్యే బాలినేని పార్టీ వీడుతారని ప్రచారం జరిగింది. అయితే బుధవారం బాలినేని ఎంపి అభ్యర్థి విషయంలో స్పష్టత ఇచ్చారు. తాను చెప్పిన వ్యక్తి అయితే మిగిలిన నియోజకవర్గాల్లో బాగుంటుందని పోరాడాను. కానీ మిగిలిన నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లకు పట్టనట్లు ఉంటే నేను అధిష్టానంతో మాట్లాడటం జరిగింది. వారికి లేని బాధ నాకెందుకు నేను అధిష్టానంతో ఎందుకు దూరంగా ఉండాలి. నా ఒంగోలు నియోజవకర్గంలో పట్టాలు ఇచ్చేందుకు చూసుకొని ఇక్కడి పరిస్థితులు బాగు చేసుకుంటా అన్నారు. ఎంపి అభ్యర్థి గురించి నా ఒక్కడి కోసం అడగలేదు బలమైన వ్యక్తికి ఇస్తే బాగుంటుందని అన్నారు. ఎంపి



విషయంలో మంచి క్యాండెట్ అడిగితే పార్టీ మారుతున్నారని అంటున్నారని పేర్నొన్నారు. ఒంగోలు ఎంపి అభ్యర్థి ఎవరైనా తనకు అభ్యంతరం లేదని పేర్కొన్నారు. దీంతో ఒంగోలు ఎంపి వ్యవహారం విషయంలో బాలినేని అధిష్టానం సూచన మేరకు రాజీ పడినట్లు సమాచారం.

## ముంబై వేదికగా 'నోవా' లిస్టింగ్ వేడుక

లిస్టింగ్ కంపెనీగా 'నోవా అగ్రిటెక్'
రైతన్నల నమ్మకంతోనే ఐపిఓలోకి
అన్నదాతల శ్రేయస్సు మా లక్ష్యం
పెట్టుబడిదారులందరికీ కృతజ్ఞతలు
నోవా అగ్రిటెక్ ఎండి ఏటుకూరి కిరణ్‌కుమార్



3 లో...

## భువనమ్మ పర్యటనలో 'గోరంట్ల' మార్క్

పార్టీ కార్యక్రమాల్లో ముందుంటున్న రవికుమార్
దర్శిలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు
గంగవరంలో 3 వేల మందికి భోజన ఏర్పాట్లు



12 లో...

## ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి పోటీలు ప్రారంభించిన కోన



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జరుగుతున్న జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అనంతరం బాపట్ల ఏరియా వైద్య శాలలో 3 కోట్ల 50 లక్షల వేయంతో శ్రీ పొట్టిశ్రీరా ములు 100 పడకల ఏరియా ఆసుపత్రి భవనం కార్పొరేటర్ హాస్పిటల్ స్థాయికి తగ్గట్టుగా ఆధునీకరణ పనులు పూర్తి చేసి ప్రారంభించిన బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి. కార్యక్ర మంలో పట్టణ వైఎస్‌ఆర్‌సిపి నాయకు లు, కార్యకర్తలు,వివిధవిభాగాల హాస్పిటల్‌స్టాఫ్‌పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్‌గా అనగాని శివశ్రీనివాసరావు



నగరం, మేజర్‌న్యూస్: గత 28 సంవత్సరాలుగా స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల అభివృద్ధికి, విద్యార్థులను ఉన్నత స్థాయికి తెచ్చేందుకు కృషి చేసిన అనగాని శివశ్రీనివాసరావును కళాశాల ఇంటర్మీడియెట్ విభాగం ఇన్‌చార్జి ప్రిన్సిపల్‌గా నియామకం చేసినట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ నిబద్ధతతో, నిజాయితీగా పనిచేసి కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారమందించాలని కోరారు. అనగాని శివశ్రీనివాసరావును అభినందించిన వారిలో వల్లభనేని బుచ్చయ్య చౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, కళాశాల పీజీ డైరెక్టర్ డాక్టర్ కేసన సురేంద్రబాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## చర్చి పండుగలో వైసీపీ ఇన్చార్జి అశోక్ బాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: నూతన సంవత్సరంలో జరుపుకునే జనవరి పండుగ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు పాల్గొన్నారు.వేమూరు నియోజకవర్గంలో పలు చర్చిలలో జరిగిన జనవరి పండుగ వేడుకల్లో పాల్గొని ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయా సంఘస్థులకు జనవరి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.వేమూరులోని లూథరన్ సంఘం,అంబేద్కర్ నగర్లోని సాల్వేష్టర్ ఆర్మీ చర్చి జనవరి పండుగ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు వేమూరు ఎంపీపీ యల్లమాటి మోహనరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు,గాజుల చిన్న భాను,వరహాపురం పిఎసిఎస్ అధ్యక్షులు తాడికొండ శీనుబాబు, కెప్టెన్ శీను,బొల్లిముంత వెంకటేశ్వరరావు,నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం గోడ పత్రిక ఆవిష్కరణ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వేగేశన ఫౌండేషన్, రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంపు గోడ ప్రతులను వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ, రమేష్ హాస్పిటల్ సిబ్బంది ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా రమేష్ హాస్పిటల్ ముఖ్య డాక్టర్ రాయపాటి మమత మాట్లాడుతూ బాపట్ల వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో,రమేష్ హాస్పిటల్ గుంటూరు వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరము ఫిబ్రవరి 4వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బాపట్ల లోని టిడిపి ఆఫీస్ ప్రక్కన గల టౌన్ హాల్ నందు జరుగునని తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపు ణులు ఎల్.రామారావు, నరములు,వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్,స్త్రీల మరియు ప్రసూతి (గైనకాలజిస్ట్) వైద్య నిపుణులు డాక్టర్ భాను తేజ, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కర్ రావు,బిపి, షుగర్ జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ సుభ,గ్యాస్,లివర్ సమస్యల వైద్యనిపుణులు డాక్టర్ లోకేష్, వైరస్ వ్యాధులకు సంబంధించిన వైద్యనిపుణులు డాక్టర్ నీరేన్ పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించెదరని తెలిపారు.ఈ శిబిరం నందు షుగర్,బిపి పరీక్షలతో పాటు గుండె మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన ఈసీజీ, పి ఎఫ్ టి మొదలగు పరీక్షలు ఉచితంగా చేయబడును.కావున ప్రజ లందరూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ఈ సదవకాశాన్ని వినియోగిం చుకోవలసిందిగా కోరారు.వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా పలు సేవ కార్యక్రమాలు చేశాము. వేగేశన ఫౌండేషన్ మరియు రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో జరుగు తున్న ఈ ఉచిత మెడికల్ క్యాంపు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుం దని అన్నారు.అవసరమైన వారికి ఉచి తంగా టెస్ట్ లు చేసి వారికి ఉచితంగా మందులు అంద జేస్తామన్నారు.ఈ వైద్య శిబిరం నందు 7గురు ప్రముఖ వైద్య నిపుణులు వస్తున్నారు. బాపట్ల నియోజకవర్గము లోని ప్రజ లు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవా లని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తీక్,రమేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి



కొల్లూరు,మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు సంక్షేమ పథకాలపై క్లస్టర్, యూనిట్, బూత్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు కే ఎస్ ఎస్ లు ఇంటింటికి అవగాహన కల్పించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిక్షకులు నాగినేని రామకృష్ణ అన్నారు.బుధవారం స్థానిక ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ నందు జరిగిన బూత్ కన్వీనర్లు క్లస్టర్ యూనిట్ సభ్యులకు జరిగిన శిక్షణశిబిరం లో ఆయన మాట్లాడారు ఎన్నికల కమిషన్ విడుదల చేసిన 2024 ఓటర్ల తుది జాబితా క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు 7వ క్లస్టర్ లోని 28బూత్ లలో బూత్ ఇన్చార్జి లు నాయకులు, కుటుంబ సాధికారిక సారథులు ఒకచోట కూర్చుని ఓటర్ల జాబితాలో ఓటర్లు అందరూ ఉన్నారా లేదా సరిచూసుకొని ఓటర్లు లేకపోయినా,ఏమైనా మార్పులు చేర్పులు చేయవలసి వచ్చినా అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఫారం 12 ను ముందుగా దరఖాస్తు చేయాలని కోరారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అంశాలను ప్రచారం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బూతుల వారీగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఒక స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలని తెలియపరిచారు. ఓటర్ల చేర్పులు, మార్పులు, వృద్ధులకు దరఖాస్తు చేయడంలో ఏదైనా టెక్నికల్ సమస్య ఉంటేఐటీడిపి వారిని సంప్రదించాలని తెలియపరి చారు. ఈకార్యక్రమంలో మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీ మైనేని మురళీకృష్ణ ,ఐటిడిపీ కో ఆర్డినేటర్ లు మానం రమేష్ యడ్లశ్రీనివాస్, యూనిట్ ఇన్చార్జి లు నాగల్ల వెంకటకృష్ణారావు, మున్నంగి విజయ్ కుమార్, వెనిగల్ల మహేష్, దొడ్డపనేని రమేష్ మరియు క్లస్టర్ బూత్ ఇంఛార్జి లు, కే ఎస్ ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ: ఇది రైతుల ప్రభుత్వమని కోన వెల్లడి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ రైతుల సమస్యల పరిష్కారానికై వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. బాపట్ల వ్యవసాయ విస్తరణ అధికారుల వ్యవసాయ సమాచార దర్శిని ను బుధవారం బాపట్ల కాపు కళ్యాణ మండపంలో రఘుపతి ఆవిష్కరించారు. రైతు సమస్యల పట్ల ఈ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ జిల్లాలో ఏఈవోల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షులు డి వేణుమాధవరావు, ప్రధాన కార్యదర్శి కేవీ సత్యనారాయణ, గుంటూరు జిల్లా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి సుదర్శన్, సురేష్ గోపి, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దిశా యాప్‌ల గురించి అవగాహన కార్యక్రమం



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల బాలకృష్ణాపురం సచివాలయం మహిళా పోలీస్ ఎం జ్యోతి, బదిరుల పాఠశాల ప్రిన్సిపల్ బి అరుణ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ, దిశా యాప్ ల గురించి బధిరుల విద్యార్థినీలకు లిపి భాషలో సైగలతో వారికి అర్థమయ్యే రీతిలో క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చిన్న పిల్లల నుంచి పండు ముసలివాళ్లపై కూడా లైంగిక దాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్నారులపై ఈ లైంగిక దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అయితే చాలావరకు తెలసిన వారి నుంచే చిన్నారులు ఇలాంటి లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ప్రస్తుత సమాజ పరిస్థితులను చూసుకుంటే చిన్న పిల్లలకు శరీర అవయవాల గురించి అవగాహన కల్పించడం చాలా అవసరం. వాస్తవానికి శరీరానికి కూడా సొంతంగా కొన్ని నియమాలు ఉంటాయని చిన్నపిల్లలకు తెలియజేయండం ఎంతో ముఖ్యం. ఒకవేళ వాటిని ఇతరులు అతిక్రమి స్తున్నప్పుడు కేవలం స్పందించడమే కాదు వెంటనే ఎలా వ్యతిరేకించాలో కూడా నేర్పించారు. ఒక బొమ్మ ద్వారా ఎక్కడెక్కడ తాకలో తాకకూడదు చిన్నారులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి క్లుప్తంగా వివరించారు.

## జనవరి పండుగ వేడుకలో మాజీ మంత్రి ఆనంద బాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: క్రైస్తవ సంఘాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే జనవరి పండుగల వేడుకలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు.వేమూరు లూథరన్ సంఘం,అంబేద్కర్ నగర్లోని సాల్వేషన్ ఆర్మీ చర్చ్,లలో బుధవారం జరిగిన,జనవరి పండగ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘస్థులకు జనవరి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి చర్చిలో ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆనంద్ బాబును ఘనంగా సత్కరించారు.ఆయనతోపాటు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్ బాబు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్,పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 9న బాపట్లలో లోక్ అదాలత్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కె.పి బాలా జీ చైర్మన్ మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆరవ అదనపు జిల్లా జడ్జి బాపట్ల వారు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిం చనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి,జిల్లా న్యాయ సేవాది. కార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు 2024 మార్చి 9న బాపట్ల కోర్టు సముదాయము నందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్య ంలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు,చెక్కు బౌన్స్ కేసులు,రెవెన్యూ కేసులు, మోటార్ ఆక్సి డెంట్ భీమా కేసులు, బ్యాంకు కేసుల, కుటుంబ తగాదాలు, ప్రీ లిటిగే షన్ కేసులను పరిష్కరిస్తారు కనుక కక్షిదా రులు తమ కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకావాలని కోరారు.

# టీడీపీలో చేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బుర్రె సత్యనారాయణ,ఆలూరి తిరు పతి కుమార్,ఆలూరి వెంకయ్య,ఆలూరు దాస్,తాతపూడి సుమన్,ఆలూరి మాణిక్యరావు, నల్లూరి రవి,నలకుర్తి రాజా,కారుమూరి కొండలు, ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ సమక్షంలో టిడిపి లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ముంబై వేదికగా"నోవా"లిస్టింగ్ వేడుక






**లిస్టింగ్ కంపెనీగా నోవా అగ్రిటెక్**
**రైతన్నల నమ్మకంతోనే ఐపిఓలోకి**
**అన్నదాతల శ్రేయస్సు మాలక్ష్యం**
**పెట్టుబడిదారులందరికీ కృతజ్ఞతలు**
**నోవా అగ్రిటెక్ ఎండి**
**ఏటుకూరి కిరణ్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వేదికగా నోవా అగ్రిటెక్ లిస్టింగ్ వేడుక బుధవారం కన్నుల పండుగగా సాగింది. షేర్ హోల్డర్స్, డైరెక్టర్స్, ముదుపరుల సమక్షంలో జరిగిన ఈ వేడుక తొలి స్టాక్ మార్కెట్ అగ్రిటెక్ లాభాల పంట పండించింది. 2007లో హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన నోవా అగ్రి టెక్ అన్నదాతల శ్రేయస్సు కోసం అనేక పరిశోధనలు జరిపి నాణ్య మైన ఉత్పత్తులను అందించింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించి రైతులకు అభ్యున్నతికి విశేష సేవలు అందించింది. రైతన్నలకు నాణ్యమైన ఉత్పత్తుల అందించి బాసటగా నిలిచింది. అన్నదాతల నమ్మకం విశ్వాసం విశ్వసనీయతే పెట్టుబడిగా అభిమానాన్ని చూరగొంది. రైతన్నలకు విశేష సేవలు అందించి కార్పొరేట్ కంపెనీలకు దీటుగా అగ్రస్థానంలో నిలిచింది. వ్యాపారమే కాకుండా తమవంతు కర్తవ్యంగా భూమి పుత్రులకు వాతావరణానికి అనుగుణంగా సూచనలు సలహాలు అందిస్తూ అన్నదాతలకు అండగా నిలిచింది.సంస్థ అందించిన విశేష సేవలు నాణ్యమైన ఉత్పత్తులతో మార్కెట్లో అగ్ర భాగాన నిలిచింది. దీంతో కంపెనీలలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో ముదుపరులు ఆసక్తి చూపారు. అన్నదాతల అభిమానంతో నోవా అగ్రిటెక్ కీర్తి ప్రతిష్టలు అందుకుంది.

**లిస్టింగ్ తొలి రోజు....లాభాల పంట**

లిస్టింగ్ అయిన తొలిరోజే ముదుపరులకు నోవా అగ్రిటెక్ లాభాల పంట పండించింది

నోవా అగ్రిటెక్ షేర్ ధర తొలి బుదవారం BSEలో ఇష్యూ ధర రూ41కి 34 శాతం ప్రీమియంతో రూ.55 వద్ద లిస్టింగ్‌గా ఉంది. అదే సమయంలో, NSEలో, నోవా అగ్రిటెక్ షేర్ ధర ఇష్యూ ధర కంటే 36.6 శాతం పెరిగి ఒక్కొక్కటి రూ.56 వద్ద లిస్ట్ చేయబడింది. ఇది BSEలో IPO ధరతో పోలిస్తే 43.4 శాతం పెరిగి దాని ఇంట్రా-డే గరిష్టమైన రూ. 58.79కి పెరిగింది.

**అన్నదాతల నమ్మకమే మా విజయం...**

అన్నదాతల నమ్మకమే సంస్థ విజయానికి చిహ్నమని నోవా అగ్రిటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటుకూరి కిరణ్ కుమార్ అన్నారు."నోవా అగ్రిటెక్‌పై నమ్మకం విశ్వాసంతో పెట్టుబడులు పెట్టిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మా విజన్, నూతన ఆవిష్కరణలు, పెట్టుబడుదారులు నమ్మకంతోనే ఐపీఓలోకి ప్రవేశించామన్నారు. అంకితభావంతో వ్యవసాయ ఉత్పత్తులను రూపొందించి కంపెనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కంపెనీ ఉన్నతికి కృషి చేసిన రైతన్నలకు బిజినెస్ పార్టనర్స్‌కు డీలర్స్‌కు ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సూపర్ సిక్స్ పథకాలతో అన్నీ వర్గాలకు సంక్షేమం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్:మండల పరిధిలోని బేస్తవారిపేట పంచాయతీ పాపాయిపల్లి గ్రామంలో గిద్దలూరు టిడిపి ఇన్చార్జి ముత్తుమల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతుందని ప్రజలకు తెలియచేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బేస్తవారిపేట పంచాయతీ పాపాయిపల్లి గ్రామంలో పర్యటించిన టిడిపి నాయకులు ముందుగా గ్రామంలోని ప్రజలను కలుసుకొని అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనలకు మద్దతుగా నిలిచి గిద్దలూరు నియోజకవర్గంలో నాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు ప్రధాన కార్యదర్శి ముప్పూరి రాము, సుబ్రహ్మణ్యం( మన్యాలు), మెకానిక్ సుబ్రహ్మణ్యం, బైరగాని శంకర్ యాదవ్, ఎస్‌కే బాషా, కూలింగ్ షాప్, సందు రమేష్, బీసు అరుణ్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగనన్న అరోగ్య సురక్ష బుధవారం గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని యాదవ బజార్‌లోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ టూ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఆరోగ్యానికి రక్ష జగనన్న సురక్ష రాష్ట్రంలో ప్రతి గడపను జల్లెల పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి సత్వర చికిత్సలు చేయించే లక్ష్యంతో సీఎం" వైఎస్ జగన్మోహన్ రెడ్డి" ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది స్పెషలిస్ట్ వైద్యుల ద్వారా చికిత్సలు అందిస్తూ శిబిరం వద్ద నేత్ర వైద్య పరీక్షలతో పాటు ఈసీజీ మలేరియా డెంగివంటి ఇతర పరీక్షలు కూడా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్లు, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు, కోట గడ్డ మరియు నంద్యాల రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యశాల వైద్యులు డాక్టర్ భార్గవ్ రెడ్డి, డాక్టర్ షరీఫ్ వార్డు కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారుల దౌర్జన్యాలు: డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి



కంభం,మేజర్‌న్యూస్: మండలంలోని కందులా పురం స్థానిక ఆరాఫత్ నగర్‌లోని 146/ఎ1 సర్వే నంబర్‌లోని స్థలంలో గతంలో కొంతమంది బాధితులు సయ్యద్ మస్తాన్ వలి తండ్రి మహమ్మద్ డాక్యుమెంట్ నెంబర్ (5084), సయ్యద్ ఖతిజాబి భర్త సయ్యద్ మియ్యా బేల్దారి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి డాక్యుమెంట్ నెంబర్ (9811), మొగల్ మహబూబ్ పిరాన్ తండ్రి చిన్న ఖాసిం పిరాన్ డాక్యుమెంట్ నెంబర్ (5985) అనువారు ప్లాట్‌ల రూపంలో కొనుగోలు చేసి ఉన్నామని బాధితులు తెలిపారు. ఈ సర్వే నంబర్‌లో ఎంతోమంది గతంలో 2014 నుండి 2018 వరకు కంభం లోని ప్రభుత్వ సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నం అని ఉద్యోగరీత్యా కొంతమంది భారత ఆర్మీలో పనిచేస్తూ దేశం కోసం ఉద్యోగ రీత్యా మేము వెళ్తే ఇక్కడ ఉన్న కొంతమంది ప్రబుద్ధులు మా స్తలాలపై డేగ కన్ను వేసి భూకబ్జాలకు పాలు పడుతున్నారని ఒక ఆర్మీ ఉద్యోగి భార్య కన్నీటి పర్యంతమయ్యారు. మా కళ్ళ ఎదుటే ఈ స్థలం మాదంటూ మేము కట్టుకుంటున్న తేట్టగోడను కాళ్లతో తన్ని రాళ్లను కిందపడేస్తూ ఈ స్థలం మాదంటూ మాపై దౌర్జన్యానికి వడికెడుతున్నారంటూ బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. అలాగే ఇదే సర్వే నంబర్‌లోని కొంత భూమిని ప్లాట్ల రూపంలో చాలామంది ప్రజలు కొనుగోలు చేశామని బాధితులు గగ్గోలు పెడుతున్న, ఈ భూమి మీది కాదు అంటూ అడ్డంగా రాళ్ళు బాతి కంచే వేశారని బాధితులు ఆరోపిస్తున్నారు, ఇవే కాకుండా ఇంకా కొన్ని స్థలాలు కబ్జాలకు పాల్పడుతున్న, అధికారులకు చిమకుట్టినట్టు కూడా లేదంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. మంగళవారం కంభం లోని తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి అర్జీ ఇవ్వగా బుధవారం తహశీల్దార్ లేకపోవడంతో డిప్యూటీ తాసిల్దార్ కు అర్జీ అందజేయడం జరిగింది అని బాధితులు వివరించారు. ఇప్పటికైనా కంభంలోని సంబధిత అధికారులు బాధితుల మొర విని స్పందించి భూకబ్జా దారులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు కన్నీటితో వేడుకుంటున్నారు. ఈ భూకబ్జా గురించి డిప్యూటీ తాసిల్దార్‌కు విలేకరులు వివరణ అడగగా ఈ భూకబ్జాల గురించి ఈరోజు మా దృష్టికి వచ్చిందని తప్పకుండా మేము వెళ్లి ఆ స్థలంలో అందరితో విచారించి బాధితులకు న్యాయం చేస్తామని డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

# ఓడిపోవడానికి జగన్ 'సిద్ధం'గా ఉండాలి

**మీడియాతో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం**



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాబోవు ఎన్నికలలో సీఎం జగన్ ఓడిపోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం హెచ్చరించారు. కొండేపి అసెంబ్లీలోని సింగరాయకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షతన సింగరాయ కొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొండేపి అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని అన్నారు . రాష్ట్ర మొత్తం జగన్ ఫోటోతో సిద్ధం అనే నినాదాలతో వందల కోట్ల రూపాయల హోర్డింగులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ప్రజాధనాన్ని వృధా చేయటం సిగ్గుచేటని అంత గెలిచే దమ్ము జగన్‌కి ఉంటే సిద్ధం అనే నినాదం ప్రజల్లోకి తీసుకెళ్లడం అనవసరమని జగన్ లో ఓడిపోతానని భయం జగన్ మొహంలో స్పష్టంగా కనపడుతుంది అని తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకోబోతుందని ప్రకాశం జిల్లాలోని అన్ని అసెంబ్లీలు బలమైన అభ్యర్థులను పెడుతున్నామని కాంగ్రెస్ ఓటింగ్ శాతం గణనీయంగా పెరగబోతుందని రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని రాష్ట్రానికి ప్రత్యేక హోదా,రాష్ట్ర రాజధానికి సమృద్ధి నిధులు సాధిస్తామని,విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుంటామని శ్రీపతి ప్రకాశం తెలియజేశారు

ఈ విలేకరుల సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె రసూల్ సింగరాయకొండ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే




ఉలవపాడు, మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైయస్సార్ నాలుగవ విడత ఆసరా పంపిణీ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన చెప్పారు. ఆసరా పథకం కింద మండలంలోని 1221 స్వయం సహాయక సంఘాలకు 9 కోట్ల 27 లక్షల రూపాయలు డ్వాక్రా అక్కాచెల్లెళ్ళు ఖాతాలో నేరుగా జమ చేశారన్నారు.అనంతరం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ముందుగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయిల మస్తానమ్మ, ఎంపీడీవో ఎన్.విజయ, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపంలో కోమటిగుంట షేక్ అబ్దుల్ సత్తార్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పాల్గొని మాట్లాడుతూ ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే వ్యక్తిత్వం కలిగి వృత్తినే దైవంగా భావించి వ్యవసాయ శాఖలో గత 32 సంవత్స రాలుగా సేవలందించి, జిల్లాలోని రైతులకు అందుబా టులో ఉంటూ జిల్లాలోని రైతులకు సూచనలు, సలహాలు అందించి మంచి పేరు ప్రతిష్టలు సాధించా రన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి అడిషనల్ డైరెక్టర్ వినయ్ చందు, జే ఓ ఏ లు కృపా దాస్, శ్రీధర్, విజయభారతి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మురళి, మూడు జిల్లాల( ప్రకాశం, గుంటూరు, పల్నాడు ) జిల్లా వ్యవసాయ అధికారులు, బాపట్ల జిల్లాలోని వ్యవసాయ సిబ్బంది, బాపట్ల జిల్లాలోని వివిధ శాఖల అధిపతులు, ఆర్డీవో కె. రవీంద్ర హాజరై ఘనంగా సత్కరించారు.

## చివరి భూముల వరకు సాగునీరు అందించాలి-బేతాళ వీరయ్య



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణా పశ్చిమ డెల్టా ఆయ కట్టుప్రాంతంలో రబీలో సాగు చేసిన పంటలకు చివరి భూముల వరకు సాగునీరు అందించాలని బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ బేతాళ వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన భట్టిప్రోలులో విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన వరి పైర్లు తుఫాను కారణంగా నేల కొరికిపోవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోయారన్నారు.ప్రస్తుతం సాగుచేసిన మొక్కజొన్న అపరాల పైర్లకు సాగునీరు అందక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అపరాల పైరుకు చీడపీడల నివారణకు పురుగుమందులు పిచికారి చేయాలంటే కాలువలలో నీరు లేకుండా, కాల్వలు ఎండిపోయాయన్నారు.యకరా చేనులో అపరాల పైరుకు, పురుగుమందు చల్లేందుకు వందలు రూపాయలు ఖర్చుపెట్టి,గ్రామాలలో నుండి నీరు ఆటోలపై చేరవేయాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. గోరుచుట్టుపై రోకలి పోటుల,ఖరీఫ్ లో నష్టపోయి, ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందక,దళారీల వద్ద అప్పులు చేసి ప్రస్తుత పైర్లు సాగు చేస్తున్న రైతులకు,సాగునీరు అందించి పైర్లు పెంచుకునేందుకు సాగునీటి శాఖ అధికారులు సహకరించాలని వీరయ్య కోరారు.

## కులగణన సర్వే నమోదు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే సచివాలయం సిబ్బంది వాలంటీర్లు భాధ్యతగా సక్రమంగా నిర్వహించాలని మండల తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా అన్నారు. బుధవారం మండలంలోని అరివేముల,డిజిపేట సచివాలయంల పరిధిలో నిర్వహిస్తున్న కులగణన సర్వేను తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఎటువంటి అక్ర మాలు పొరపాట్లు లేకుండా పరిశీలించి కులగణన సర్వే నిర్వహించాలని అదేవిధంగా గ్రామాలలో ప్రజలకు కులగణన సర్వే మీద అవగాహన కల్పించి వారి నుండి వివరాలు సేకరించి సక్రమంగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగుల్ మీరా వెంట అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఉన్నారు.

# అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలలో నామినేషన్ల స్వీకరణ వరకు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బాపట్ల జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హోమ్ ఓటింగ్ వంటి నూతన విధానం అమలులోకి రానుందని 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగులు ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే అలాంటి వారికి నూతన విధానం ద్వారా ఇంటి వద్దనే తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్థానికంగా నివాసం ఉండే వారందరికీ ఓటు హక్కు తప్పనిసరిగా కల్పించడమే ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. డిసెంబర్ 9వ తేదీ నుంచి ఇప్పటివరకు మొత్తం 39,412 దరఖాస్తులు వచ్చాయన్నారు. నూతన ఓటర్ల దరఖాస్తులతో పాటు చిరునామాల మార్పులు, చేర్పులు దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 5,083 దరఖాస్తులు తిరస్కరించగా, 8,818 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఎన్నికల కొరకు ఈవీఎం యంత్రాలు పంపిణీ, స్ట్రాంగ్ రూమ్ లు ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఎంపిక చేసి రాష్ట్ర ఎన్నికల అధికారులకు నివేదిక పంపామన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతులు వస్తే కమిషన్ మార్గదర్శకాల అనుసరించి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణ కాంత్, ఆప్ పార్టీ నాయకులు బాలాజీ, బి.ఎస్.పి నాయకులు కె. కోటేశ్వరరావు, బిజెపి నాయకులు కె.వి రామకృష్ణ, సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలను గుర్తించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల తుది జాబితా రూపొందించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు, జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలను గుర్తించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా అన్నారు.బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో జరిగిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ట్రైనింగ్ కు,క్లస్టర్ కన్వీనర్ వామనపల్లి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు ప్రతిపక్ష పార్టీల వారి ఓట్లను తొలగించేందుకు రూపకల్పన చేస్తారని,ప్రతినిత్యం ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.క్లస్టర్ ట్రైనీ నక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేర్లు లేని వారు ప్రతి ఒక్కరు ఫారం 6 ను పూర్తి చేయాలన్నారు.మరణించిన, గ్రామంలో లేని వారి పేర్లను తొలగించేందుకు ఫారం 7ను ఉపయోగించాలన్నారు. అదేవిధంగా పార్టీ రూపొందించిన ఆరు పథకాలతో కూడిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యులకు వివరించి భవిష్యత్తు గ్యారెంటీ కార్డులను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జున రావు,వేమూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ సిరాజుద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,కొన్నిపాటి లోకానంద్,దీపాల ప్రసాద్, రఘురామయ్య,డొక్కు శ్రీనివాసరావు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు,క్లస్టర్ సభ్యులు పాల్గొన్నారు.

## భువనేశ్వరికి ఘన స్వాగతం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టు చేయడాన్ని తట్టుకోలేక టిడిపి కార్యకర్తలు మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు విచ్చేసిన నారా భువనేశ్వరికి బుధవారం సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్ వద్దటిడిపి మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. నారా భువనేశ్వరి కాన్వాయిని ఆపి స్వాగతం పలికారు. ఆమె కొద్ది నిమిషాలపాటు మహిళలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు మన్నం రంగనాయకమ్మ, నార్నె మాధవీలత, కొత్తపల్లి పద్మ, ఝాన్సీలత, టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, నాయకులు ముప్పరాజు శ్రీనివాసరావు, ఆళ్ల రాము, రావులపల్లి సురేష్ బాబు, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, ఎస్.శ్రీరామ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## 2.5 లక్షల విలువైన ఇంటర్నేషనల్ రేసింగ్ సైకిల్ బహుకరణ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం హైస్కూల్ కు 2 లక్షల 50 విలువ చేసే స్కాట్ ఇంటర్నేషనల్ రేసింగ్ సైకిల్ ను ప్రముఖ సమాజ సేవకులు, కేర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మోపర్తి జాన్ ఉచితంగా బహుకరించారు. ఇదే హైస్కూల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని పిట్టు అనురాధ రెడ్డి సైక్లింగ్ లో ఇటీవల జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించారు. సైక్లింగ్ పోటీలో జాతీయ స్థాయికి మరి కొంతమంది విద్యా ర్థులు ఎదిగేలా తమ స్వచ్ఛంద సంస్థ తరపున ఈ రేసింగ్ సైకిల్ బహుకరించినట్లు మోపర్తి జాన్ తెలిపారు. సమాజం లో ప్రభుత్వ పాఠశాలల పట్ల మక్కువ పెరగాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిం చడం శుభసూచకం అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. తమ సంస్థ ద్వారా క్రీడాకారులకు చేయూతనందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నా రు. ఈ కార్యక్రమంలో కేర్ సంస్థ అధ్యక్షురాలు సృజన భారతి, మిషన్స్ డైరెక్టర్స్ స్టీవ్ కాలిన్స్, హై స్కూల్ ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు పుష్పేంద్ర రెడ్డి, పి.ఈ.టి ఎం. గోపి, ఉపాధ్యాయులు పద్మ కుమారి, డేవిడ్, స్కూల్ విద్యా కమిటీ సభ్యులు, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని తల్లిదం డ్రులు పిట్టు సుబ్బారెడ్డి, నాగలక్ష్మి, గ్రామ పెద్దలు ఉన్నారు.

## సాదాసీదాగా కౌన్సిల్ సమావేశం





రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలో నివసిస్తున్న మాజీ సైనికులకు సంబంధించిన ఇంటి పన్నును మినహాయింపు అంశాన్ని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించామని మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ తెలిపారు. పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశం బుధవారం నిర్వహించారు. 36 అంశాలతో కూడిన అజెండాను సభ్యులు ఆమోదించారు. ముందుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి ని వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశి విశ్వనాథ గుప్తా పురపాలక సంఘ సభ్యులకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జీ. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పెద్ద మసీదు వద్ద నుండి అంకం చెట్టు వరకు గల నూతన రోడ్డును మోపిదేవి వెంకట రమణ రావు (ఓల్డ్ టౌన్) రోడ్డు గా అలాగే ఏడో వార్డు పరిధిలోని చింతలపూడి వారి వీధి అడ్డరోడ్డు నుండి గవిడి వారి వీధి వరకు గల రోడ్డును గతంలో శొంఠి వారి వీధి(రెడ్డి వారి వీధి) సుమారు1991 సంవత్సరంలో రెడ్డి వారి వీధి గా మార్చుతూ అప్పటి కౌన్సిల్ తీర్మానం చేసిందని అయితే ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కి అత్యంత సన్నిహితులు అయిన రెడ్డి శివశంకర్ ఏడవ వార్డుకు కౌన్సిలర్ గా ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఆ వీధికి రెడ్డి శంకర్ వీధిగా మార్పు చేసినట్లు ప్రశాంత్ తెలిపారు.పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.15.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వీటిలో పారిశుధ్ధ్య పనులకు సంభందించి రూ.4.50 లక్షలు, కార్మికుల యూనిఫామ్ కు లక్ష రూపాయలు, కొబ్బరినూనె, సబ్బుల పంపిణీకి రూ. 3 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. డ్రైనేజీలు నిర్మాణానికి రూ.5 లక్షలు వాటర్ వర్క్స్ కు లక్ష రూపాయలు, పార్కుల అభివృద్ధికి మరో లక్ష రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. కౌన్సిల్ సభ్యులు అందరూ సంఘటితంగా పట్టణాభివృద్ధి కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో కమిషనర్ టి. రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ రోహిణి,పురపాలకసంఘ అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



మార్టూరు, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ నూతన కార్యవర్గ నియామకం బుధవారం మార్టూరు మండల ఆర్య వైశ్య సంఘ భవనంలో జరిగింది. ఈ మేరకు అధ్యక్షులుగా మోదడుగు మురళి, సెక్రటరీగా శ్రీరాం పవన్, ట్రెజరర్‌గా అర్వపల్లి సురేంద్రని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పరిశీలకులుగా వాసవి ఇంటర్నేషనల్ వైస్ ప్రెశిడెంట్ సుదర్శన్ సాయి, చంద్ర కళ ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో ఖాజీపాలెం జట్టు ఘనవిజయం



పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధి లోని ఖాజీపాలెం గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవంలో భాగంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన రోజున పిట్టలవానిపాలెం మండలం, ఖాజీపాలెం జట్టుకు మరువలేని సత్కారం. నియోజకవర్గస్థాయి బహుమతి ప్రదానం ఖాజీపాలెం ఖో ఖో మహిళా జట్టులో గెలు పొందిన ఆనందం జాతీయ బాలికా దినోత్సవం వేళబా పట్లనియోజకవర్గస్థాయిలో జరుగుచున్న ఆడుదాం ఆంధ్రాలి ( బిఇది అందరి ఆట)బి క్రీడా పోటీలలో భాగంగా బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాల క్రీడా మైదానములో జరిగిన ఖో ఖో మహిళా పోటీలలో బాపట్ల మండలం వారితో తలపడి వారిని తమదైన క్రీడా నైపుణ్యంతో వారిని స్కోరులో జీరో కే పరిమితం చేసి 18 పాయింట్లు స్కోరుతో ఘనవిజయం సాధించిన ఖాజీపాలెం గ్రామ సచివాలయము జట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయము,బాపట్లలో ఘనంగా జరిగిన నియోజకవర్గస్థాయి బహుమతి ప్రదాన క్రీడా వేడుకలలో ప్రశంసా పత్రములు, మెడల్స్,షీల్డ్ నుక్రీడోత్సాహంతో అందుకుంటున్న విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాజీ పాలెం గ్రామ సర్పంచ్ కంఠం అనూష ప్రసన్నరాజు, ఎంపీడీవోభవనం మారుతి శేషమాంబ, కాజీ పాలెం పంచాయితీ కార్యదర్శి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 54వ వార్షికోత్సవం, సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలు రకాల సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పి.రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ విద్యా ర్థులు చక్కని అలవాట్లను అలవర్చుకొని ఉన్నత లక్ష్యాల ను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలకు చక్కగా ప్రిపేర్ అయ్యి కళాశాలకు మంచి ఫలితాలు తీసుకువచ్చి అధ్యాపకులకు తల్లిదం డ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ బాలకృష్ణ, పామూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, ప్రధానోపాధ్యాయులు సంజీవ్, విజయలక్ష్మి, పీఎంసీ కమిటీ అధ్యక్షులు నారాయణ, టంగుటూరి గోవిందరా వు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# టిడిపి నీచ సంస్కృతికి తెరలేపింది - ఆమంచి కృష్ణమోహన్



మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రానైట్ పరిశ్రమలపై మైనింగ్ అధికారులు దాడులు చేస్తే వైసిపి గుండాలు దాడి చేశారని అనడం ఇది టిడిపి నీచ సంస్కృతికి అద్దం పడుతుంది అని చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. బుధవారం మార్టూరు మార్కెట్ యార్డులో నిర్వహించిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్టూరు పరిసర ప్రాంతాలలో మొత్తం 500పై చిలుకు గ్రానైట్ పాలిషింగ్ యూనిట్స్ ఉన్నాయన్నారు. వీటిల్లో అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారని అధికారులు తనిఖీ కోసం ఫ్యాక్టరీలకు రాగా వారిపై నిర్ధాక్షణంగా దాడులకు టిడిపి నాయకులు తెగబడ్డారని అన్నారు. చట్టపరంగా ప్రభుత్వానికి మైనింగ్ డిపార్ట్మెంట్‌కి రాయల్టీ, జీఎస్టీ కట్టిన తర్వాత మాత్రమే క్వాంటిటీని బట్టి ఎక్కడి నుంచి ఆర్డర్ వచ్చిందో అక్కడికి సెండ్ చేయాలి. ఇది చట్ట ప్రకారమైన వ్యాపారం అన్నారు. కొన్ని పత్రికలు పెద్ద ఎత్తున అక్రమ రాతలకు తెరలేపుతుంది అని అన్నారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలకు వైఎస్ఆర్సిపి పార్టీ గాని.. ఆమంచి కృష్ణమోహన్ సపోర్ట్ చేస్తున్నారని అక్రమ రాతలు రాయడం హేయమైన చర్య అన్నారు. ఏదైనా వ్యాపారం చేసేటప్పుడు టిడిపి వ్యాపారస్తులు, వైఎస్ఆర్సిపి వ్యాపారస్తులు, కాంగ్రెస్, జనసేన వ్యాపారస్తులు అని ఉంటారా అని ప్రశ్నించారు. 3,4 నెలల నుండి అక్రమ వ్యాపారం జరుగుతుంది దానిలో మా వైఎస్ఆర్సిపి భాగస్వామ్యం ఉంది అని తప్పుడు రాతలు రాశారని దుయ్యబట్టారు.400 వందల పాలిషింగ్ యూనిట్లలో ఒక్కటంటే ఒక్కటైన వైఎస్ఆర్సిపి భాగస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు.

తనిఖీ చేసిన అధికారులకు వైఎస్ఆర్సిపికి అసలు సంబంధం ఉందా అని ప్రశ్నించారు. గ్రానైట్ అక్రమ రవాణా నిరోధించడానికి చేసే ప్రయత్నంలో భాగంగా తనిఖీ చేశారని అవి దాడులు కాదని అన్నారు. ధి నిర్వహణలో భాగంగా అధికారులు రెండు బ్యాచ్లుగా వచ్చారు. ఇలాంటి నీచమైన చర్యలను మా వైఎస్ఆర్సిపి పార్టీ గాని, నేను గాని ఎప్పటికీ ఒప్పుకోను అని ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు.దీనిపై పోలీస్ డిపార్ట్మెంట్ వారు కంటి తుడుపు చర్యగా మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులపై జరిగిన దాడులలో 20 నుండి 30 మంది దాకా పాల్పడితే కేవలం ఇద్దరిని ముగ్గురిని అరెస్టు చేయడం ఏంటనీ ,ఈ చర్యలను మేము ఖండిస్తున్నామని ఆమంచి కృష్ణమోహన్ స్పష్టం చేశారు. చట్టపరమైన తనిఖీలను అడ్డుకొని వారిపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని అరెస్టు చేసి తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆమంచి కృష్ణమోహన్ తో పాటుగా మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేశావళి, మార్టూరు మండల ఎంపీపీ భర్త బణావాత్ బాబు నాయక్, మార్టూరు గ్రామ సర్పంచ్ భర్త భూక్య రాజా నాయక్, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ పాల డైరీ చైర్మన్ ఉప్పలపాటి చంగలయ్య, మార్టూరు మండల జెసిఎస్ కన్వీనర్ గర్నెపూడి రవి చందు, కారంచేడు మండల ఎంపీపీ నీరుకట్టు వాసు బాబు, చిన్నగంజాం మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి,బాపట్ల జిల్లా వక్స్ బోర్డు సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి, ఎస్సీ సెల్ నాయకులు మైలా చిన్న నాగేశ్వరరావు, యద్దనపూడి మండల నాయకులు మువ్వల రాంబాబు, గోరంట్ల సాంబయ్య, ఇంకొల్లు మండల మాజీ జడ్పిటిసి నూతలపాటి బలరామ్, అడపా సుధాకర్ రెడ్డి, బొబ్బేపల్లి గ్రామ పిఎసిఎస్ అధ్య క్షులు ఉప్పలపాటి అనిల్ చౌదరి, కాకోలు వెంక టేశ్వర్లు, అట్లూరి సుకుందరావు , జెట్టి ప్రేమ్ కుమార్, రామ్ బూరగ,వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీ మెంబర్లు , వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి ఏలూరి అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడిని సీనియర్ రాజకీయ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ అయ్యారు. వెంకయ్యకు కేంద్రం పద్మవిభూషణ్ ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణమని ఈ సందర్భంగా ఏలూరి అన్నారు. తెలుగు రాజకీ యాల తోపాటుగా, దేశ రాజకీయాలకు విలువ నేర్పిన యోధుడు వెంకయ్య నాయుడు అంటూ ఆయన కితాబిచ్చారు. దేశ రాజకీయాల్లో వెంకయ్యనాయుడి వంటి విలక్షణ నాయకులు కొందరు మాత్రమే ఉంటారని, నిరంతరం ఆయన తెలుగు భాష అభివృద్ధి కోసం, తెలుగుజాతి కోసం పనిచేశారని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కీర్తించారు. సమకాలీన రాజకీయాలు విలువలతో ఉన్నప్పుడు దేశ ప్రజలకు మేలు జరుగుతుందని వెంకయ్య సూచనలు నేటికీ ఆదర్శమని ఈ సందర్భంగా ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. విషయం ఏదైనా, సూటిగా స్పష్టంగా చెప్పడంలో వెంకయ్యను మించినవారుండరని ఏలూరి అన్నారు. ఈ సందర్భంగా ఫార్మా రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణల గురించి ఏలూరి, వెంకయ్యకు వివరించారు. కొత్తగా ఫార్మా రంగం ఎలాంటి అడుగులు వేస్తోంది రీసెర్చ్ రంగంలో వస్తున్న మార్పుల గురించి ఏలూరి, వెంకయ్యనాయుడికి వివరించారు. రీసెర్చ్ ఎంతగా అభివృద్ధి చెందితే ప్రజలకు అంత మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వెంకయ్య అన్నారని డాక్టర్ ఏలూరి వివరించారు.

## పార్టీకి సంబంధం లేదు

**- ఏలూరి సాంబశివరావు**



బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల అసెంబ్లీ నియో జకవర్గంలో పులుగు మధుసూదన రెడ్డి అనే వ్యక్తి తెలుగుదేశం పార్టీ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తూ సొంత ఏజెండాతో చేస్తున్న కార్యకలాపాలకు పార్టీకి సంబంధం లేదు. తెలుగుదేశం పార్టీ పేరుతో నియోజకవర్గంలో ఆయన చేస్తున్న కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ కి ఎటువంటి సంబంధం లేదు. కావున తెలుగుదేశం పార్టీ నాయకు లు,కార్యకర్తలు, అభిమానులు గమనిం చగలరని తెలిపారు ఏలూరి సాంబశి వరావు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు.

## జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు ఆలస్యం చేయకండి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జగనన్న ఇళ్ల నిర్మాణం పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయో ఎందుకు ముందుకు పోవడం లేదు అర్థం కావడం లేదు ఎవరి లోపాలు అధికా రులు లోపల ఇకపోతే లబ్ధిదారుల ప్రాబ్లమా తెలియటం లేదని ఎంపీడీవో కే.జలాజాక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతివారం బుధవారం మీటింగ్లు పెట్టడం ఏదో ఒకటి చెప్పడం సరే అని చెప్పడం మళ్ళీ సమస్య ఎక్కడి సమస్య అక్కడే ఉండటం అర్థం కావడం లేదు జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు ఇచ్చిన టార్గెట్ పూర్తి అవుతుందా లేదా హౌసింగ్ ఇన్స్పెక్టర్ను సింగును అడిగి తెలుసుకున్నారు. ఇల్లు ఉన్నాయి స్థలాలు ఉన్నాయి అయి నా రాజకీయ నాయకులు వాళ్ళకి ఏమీ లేవు అంటూ వాళ్లకి ఉచితంగా ఒకటిన్న సెంటు స్థలం ఇవ్వడం దానికి కట్టుకోవడానికి నిరాకరించడం ఆ ఉంటే ఉండేదిలే ఎక్కడికి పోయిద్ది ఆ స్థలం అంటూ లబ్ధిదారులు వెనకడుగు వేస్తున్నారు. ఐదు సంవత్సరాలు దాదాపు పూర్తి అయ్యే సమయం దగ్గర పడింది అయినా కూడా నూరు శాతం కాదు 50శాతం కూడా ఈ మండలంలో జగనన్న నిర్మాణ పనులు పూర్తికాలేదు. ప్రతి శుక్రవారం హౌసింగ్ డే కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆ కార్యక్రమం పోవడం తప్ప ఆ సమస్యలు పరిష్కారం కాలేదు. ఎవరు ఇల్లు కట్టుకునేం దుకు ముందుకు రాలేదు. బిల్లులు ఏమైనా పెండింగ్లో ఉన్నాయా అవి కూడా అర్థం కావటం లేదు కావున అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఈ జగనన్న ఇలా నిర్మాణం పనులు ఫిబ్రవరి 15వ తేదీ లోపు పూర్తి అయ్యే విధంగా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఎంపీడీవో సూచించారు. అనంతరం కుల గణాల సర్వే కార్యక్రమం పూర్తి చేయడంలో పంచాయతీ కార్యదర్శులు టీంలు గ్రామ వాలంటీర్లు నిర్లక్ష్యం వహించరాదన్నారు. అదే మాదిరిగా గ్రామ వాలంట ద్వారా ఆరోగ్యశ్రీ కార్డుల డిస్ట్రిబ్యూషన్ వెంటనే లబ్ధిదారులకు చేరే విధంగా ప్రతి పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఎం.అంజలీదేవి, పంచాయతీ కార్యదర్శిలు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## వ్యవసాయ సమాచార దర్శిని ఆవిష్కరించిన కోన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వ్యవ సాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయి లో రైతులకు అందుబాటులో ఉండా లని బాపట్ల శాసనసభ్యులు కోన రఘు పతి అన్నారు. వ్యవసాయ విస్తరణ అది కారుల వ్యవసాయ సమాచార దర్శిని ను బుధవారం కాపు కళ్యాణ మండపం లోరఘుపతి ఆవిష్కరించారు.రైతు సమ స్యల పట్ల ఈ ప్రభుత్వం సాను కూలంగా ఉందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ జిల్లాలో ఏఈవోల సమస్యల నుఎప్పటి కప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయవిస్తరణ ధికా రుల సంఘం అధ్యక్షులు డి వేణుమా ధవరావు, ప్రధా న కార్యదర్శి కేవీ సత్యనారా యణ, గుం టూరు జిల్లా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి సుదర్శన్, సురేష్ గోపి, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బీసీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం : ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు సూచన మేరకు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డా.ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం వెలిగండ్లలోని తాడివారిపల్లిలో 'జయహో బీసీ' కార్యక్రమం పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పటి నుండి బీసీలకు అభివృద్ధికి ఎంతో చేసిందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ చేసిన సేవ గురించి వివరించడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కాసునూరి మౌలాలి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక బాల కోటయ్య, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్యామల కాసిరెడ్డ్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, కొండూ విజయ భాస్కర్ రెడ్డి, కీసరి రమణా రెడ్డి, మజహార్, మాజీ సర్పంచ్‌లు ఒంగోలు శ్రీను, మొపూరి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం: నారా భువనేశ్వరి

## జంపాల నరసింహారావు కుటుంబ సభ్యులకు 3 లక్షలచెక్కు అందజేత





తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీలో జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని ఆలయ క్షేత్రం వద్ద ఉన్న తేజ వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త జంపాల నరసింహారావు చంద్రబాబు అక్రమ అరెస్టు చేసినందుకు చనిపోవడం జరిగింది వారి కుటుంబ సభ్యులకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి వారి భార్యకు ప్రసన్నలక్ష్మికి మూడు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి తెలుగుదేశం కార్యకర్త మా ఇంటి మనుషుల్లాగా ప్రతి ఆడపడుచు మా ఆడపడుచు లాగా చూసుకుంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలబడుతూ తోడుగా ఉంటామని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి మహిళ కంకణం కట్టుకొని మరల తెలుగుదేశం జనసేన ప్రభుత్వం వ చ్చే విధంగా ముందుకు నడవాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షుడు కుటాల ప్రసాదు దర్శి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు గరికిపాటి వెంకట్ దర్శి నియోజకవర్గ టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు బాలాజీ ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామచర్ల జనార్ధన యస్ఎన్‌పాడు ఇంఛార్జి బిఎన్ విజయ్ కుమార్, నియోజకవర్గం పరిశీలకులు నాదెంళ్ల బ్రహ్మం చౌదరి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ బడే, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్‌బాబు శాగం కొండారెడ్డి, వల్లపునేని సుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర రెడ్డి, రామ కోటిరెడ్డి, ఐ.శ్రీనివాస్ రెడ్డి, కే.రామరావు, రాచకొండా వెంకట రావు, కనిశెట్టి రామ లక్ష్మయ్య, పాశం సూరిబాబు, తిరుపతి, స్వామి లక్ష్మీనారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు పి.రమేశ్ బాబు, ఎస్సి సెల్ అధ్యక్షులు ఆర్.పరిశుద్ధ రావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరా మొహిద్దీన్, బెల్లంకొండవారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పుట్టా నరసింహారావు, జనసేన వీర మహిళ మారా బత్తుల సుజాత, జనసేన నాయకులు కన్నెగంటి వెంకటేశ్వర్లు, యువ నాయకులు సానే సురేశ్, సాయి, చాట్ల డాని, జాస్తి శ్రీను, నేరెళ్ల కిశోర్, జాస్తి గిరిబాబు, ఆదినారాయణ రెడ్డి, కైపు నాగార్జున రెడ్డి, గుడా పుల్లా రెడ్డీ, సర్పంచ్ గురువా రెడ్డీ, పెరి రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితులు లేవు

## రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందుల





పొదిలి, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం 14,15,16 వార్డులో రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందులకు ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. ఈ సందర్భంగా కందుల ఆయన తనయుడు విగ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని అన్నారు. ఒక్క అవకాశం పేరుతో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారం తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మండల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సమంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, గొట్ల గట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ ,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షాబీర్, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మాజీ ఎంపిటిసిలు ఇమాంసాహెబ్, గాలిముట్టి నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహీద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి మాజీ వార్డ్ సభ్యులు జ్యోతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ: బూచేపల్లి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో మండల ప్రజా పరిషత్ ఆవరణలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి





నియోజకవర్గం వైసిపి ఇంఛార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా పథకం కింద 6 కోట్ల ఆరు లక్షల 71 వేయి రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందడానికి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలు ఇచ్చిన వైయస్సార్ ఆసరా పథకం ద్వారా అక్క చెల్లెమ్మలకు నిధులు కేటాయించారు అని అన్నారు. బూచేపల్లి కుటుంబ సభ్యులను మండల వైసీపీ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డీ. మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, కోట రామిరెడ్డి, గొల్లపాటి మోషే, ఐవి సుబ్బారెడ్డి, అలోకం హరిబాబు, గుజ్జుల యోగిరెడ్డి, గుజ్జుల తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, గంగిరెడ్డి శివారెడ్డి, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ఎంపిడిఓ కేవై కీర్తి, పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పట్టణ ఎస్సైగా ఆనంద్‌భాస్కర్ బాధ్యతలు స్వీకరణ




కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణ ఎస్సైగా ఆనంద్‌భాస్కర బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై హనీఫ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఇల్లా ఉన్నతాది, కారులు విఆర్‌కు పంపి ఆనంద్ భాస్కర్‌ను పట్టణ ఎస్సైగా నియమించడంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

## నాయిబ్రాహ్మణ కుటుంబాలు టిడిపిలో చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండలం రామగోపాలపురం ,పందువ ,మోటుపల్లి ,నాగులవరం గ్రామాలకు చెందిన 13 నాయిబ్రాహ్మణ కుటుంబాలు వైసిపి వీడి మాజీ ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 56 నెలల్లో జరిగిన అభివృద్ధి సూన్యమని తెలిపారు. రాష్ట్రంలో అరాచకాలు, అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతున్నాయని అన్నారు. టీడీపి అధికారంలోకి వస్తే ఇంటింటికి కుళాయి, ట్రిపుల్ ఐటి, నిమ్జ్ ,రైల్వే మార్గం, వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి బుద్ది చెప్పి టీడీపీని ఆదరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.నాగయ్య, ఎస్.శ్రీనివాసులు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.పెద్ద తిరుపాలు, వెంకట రత్నం, ఎస్.వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, నాసరయ్య, డి.నరేంద్రబాబు, డి.సుధాకర్, రమణయ్య, శివనాగరాజు, నరేష్ తదితరులు ఉన్నారు.






# రాష్ట్ర ప్రజల కోసం... చంద్రబాబు జీవితం




**మొదటి పేజీ తరువాయి** నిర్బంధించారు. ఆయన అక్రమ అరెస్టును తట్టుకోలేక పార్టీ బిడ్డలు మనస్తాపంతో మరణించారు. వారి కుటుంబాలకు నేను ఆర్థికసాయాన్ని బ్యాంకు అకౌంట్ల ద్వారా ఇచ్చే అవకాశం ఉన్నా.. దాన్ని కాదనుకున్నాను. పార్టీ బిడ్డల కుటుంబాలను నేరుగా కలిసి, వారిని ఓదార్చాలనే ఉద్దేశంతో నేను నేరుగా బాధిత కుటుంబాల ఇళ్లకు వచ్చాను. నాకు అడుగడుగునా స్వాగతం పలుకుతున్న మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపుతున్న ప్రేమాభిమానాలకు నా నిండు కృతజ్ఞతలు. టీడీపీ కార్యకర్తలను పార్టీ నుంచి ఏశక్తీ వేరు చేయలేదని నేను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను. సమయంతో సంబంధం లేకుండా నా కోసం రోడ్లపై నిలబడుతున్న కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది. గతంలో చంద్రబాబు ప్రజల గురించి ఎందుకు ఇంత ఎక్కువ ఆలోచిస్తున్నారు? కుటుంబాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు? అని అనుకునేదాన్ని కానీ...ఇప్పుడు ప్రత్యక్షంగా చంద్రబాబుపై ప్రజల్లో ఉన్న ప్రేమాభిమానాలు చూశాక నా అభిప్రాయం తప్పు అని తెలిసింది. చంద్రబాబుపై పార్టీ కార్యకర్తలు చూపించే ప్రేమను కుటుంబ సభ్యులుగా మేము కూడా చూపించలేమో అనిపించింది. చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతోంది. వాటన్నింటి నుండి చంద్రబాబును పార్టీ కార్యకర్తలు కాపాడుకోవాలి. ఎవరికి కష్టం వచ్చినా ఒకరికొకరు సాయం చేసుకుంటూ ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు గురించి నాకు ఇక ఏ భయం లేదు. అక్రమ అరెస్టు గురించి కూడా నేను ఇప్పుడు బాధపడడం లేదు. మాకు, చంద్రబాబుకు కార్యకర్తలు ఉన్నారనే ధైర్యం, నమ్మకం నాకు కలిగింది. మీరు మాపై, పార్టీపై చూపిస్తున్న ప్రేమకు ఎప్పుడూ కృతజ్ఞులమే అని భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ఆర్థికంగా ఆదుకుంటున్న భువనేశ్వరిని పార్టీ కార్యకర్తలు అభినందించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

**దర్శి నియోజకవర్గంలో...**

పర్యటనలో భాగంగా తొలుత ఆమె దర్శి నియోజకవర్గ తూర్పు గంగవరం గ్రామానికి భువనేశ్వరి వెళ్లారు. దర్శి 5వ వార్డులో తురిమెళ్ల పరిశుద్ధరావు చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందారు. ఆయన చిత్రపటానికి భువనేశ్వరి నివాళులర్పించారు. భువనేశ్వరిని చూసి కన్నీటి పర్యంతమైన పరిశుద్ధరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందజేశారు. అలాగే తాళ్లూరు మండలం, ఈస్ట్ గంగవరం గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతిచెందిన కార్యకర్త జంపాల నరసింహారావు చిత్రపటానికి భువనేశ్వరి నివాళులు అర్పించారు. ఆదరించేవారు లేక సోమవరప్పాడు తేజ వయోవృద్ధ ఆశ్రమంలో చేరిన నరసింహారావు భార్య ప్రసన్నలక్ష్మిను ఓదార్చి, ధైర్యం చెప్పారు. రూ.3 లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందజేశారు. ముండ్లమూరు మండలం, సింగన్నపాలెం గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్త బత్తిన హనుమంతరావుకు నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. 3 లక్షలు ఆర్థిక సహాయం చేశారు.

**కొండేపి నియోజకవర్గంలో...**

చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతిచెందిన కార్యకర్త దుగ్గినేని అరుణ్ కుమార్‌కు నివాళులర్పించారు. అరుణ్ కుమార్ కుటుంబసభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పి రూ.3 లక్షల




చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు.

**కందుకూరు నియోజకవర్గంలో...**

కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు మండలంలోని టెంకాయచెట్లపాలెంలో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్త వాయల సుందరరావుకు నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు ఆ కుటుంబానికి 3 లక్షల ఆర్థిక సహాయం చేశారు. అలాగే ఆత్మకూరులో ఎండ్లూరి చిన కోటయ్య కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంచెప్పారు. ఆకుటుంబానికి ఆర్థిక భరోసాగా 3 లక్షలు అందజేశారు.

# సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నియామకం కాబడ్డ నోడల్ అధికారులు, వారికి కేటాయించిన విధులపై పూర్తి అవగాన పెంపొందించుకొని అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్, నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరం నందు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నియామకం కాబడ్డ నోడల్ అధికారులతో సమావేశమై, చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, స్వీప్ యాక్టివిటీస్, ఈవీఎం మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, ఎంసిఎంసి, ఎలక్ట్రరోల్స్, ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించే ముందస్తు విధులకు సంబంధించి నోడల్ అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే ఎన్నికల సిబ్బందికి సమర్ధంగా శిక్షణ అవసరమని, అందుకనుగుణంగా అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల జాబితాను సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్, సంబంధిత నోడల్ అధికారిని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదుతో పాటు ఓటు హక్కు వినియోగంపై అవగాహన పెంపొందించెలా ముమ్మరంగా స్వీప్ యాక్టివిటీస్ ను నిర్వహించేందుకు ప్రణాళిక బద్దంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నాటికి జిల్లాలోని అన్నీ పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి చేపట్టాల్సిన ప్రాథమిక చర్యలపై పూర్తి స్థాయిలో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, నోడల్ అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారులకు కేటాయించిన విధులకు సంబంధించి చేపట్టిన చర్యలపై ప్లాన్ ఆఫ్ ఆక్షన్‌ను రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్, నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 15వ డివిజన్‌లో జనచైతన్య యాత్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్: 15వ డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, ఉపాధ్యక్షులు సాయి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 77వ రోజు ఒంగోలులోని 15వ డివిజన్ అన్నవర ప్పాడు ప్రాంతంలో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు జనసేన నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శులు ఉంగరాల వాసు, సుంకర కళ్యాణి, తన్నీరు ఉష, కార్యక్రమల కమిటీ సభ్యులు బొందిల మధు, తిరుమలశెట్టి నాని, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 21వ డివిజన్ అధ్యక్షులు వాసుకి నాయుడు, మహిళ పల్ల అపర్ణ, కిరణ్ శనగల తదితరులు పాల్గొన్నారు.



# వైసిపీ పాలనలో ఒంగోలు అభివృద్ధి శూన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నారీ కోసం - నాగ సత్యలతమ్మ కార్యక్రమంలో భాగంగా దామచర్ల నాగసత్య లత బుధవారం ఒంగోలులోని 19వ డివిజన్‌లో స్థానిక మహిళలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సమస్యలపై వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగసత్య లత మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 19వ డివిజన్ అభివృద్ధి పథంలో నడిస్తే నేడు వైసీపీ ప్రభుత్వ పాలనలో ఒక్క పని కూడా చేసిన పాపానపోలేదని ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 19వ డివిజన్ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

**మళ్లీ టిడిపిని గెలిపించుకుందాం....**
**నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం**

**19వ డివిజన్‌లో 'నారీ కోసం నాగ సత్యలతమ్మ'**



# పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 10వ తరగతి టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు ఆవిష్కరించారు. విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో స్థానిక డిఈఓ కార్యాలయంలో ఈ ఆవిష్కరణ జరిగిందతి. సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డివో సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు ప్రతిభ కలిగిన విద్యార్థులు అందరూ కూడా టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపాటి జగదీష్ రాష్ట్ర అధ్యక్షులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి, విద్యార్థి జేఏసీ నాయకులు కార్తీక్, సూర్య, కృష్ణ, కరుణాకర్, సతీష్, రాము, అరుణ్‌ల ఉన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన రైతు నాయకుడు దగ్గుబాటి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అవమాన భరించలేక గుండెపోటుతో మరణించిన కుటుంబాలకు పరామర్శించడానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వచ్చే నేపథ్యంలో జరుగుమల్లి రైతు నాయకుడు దగ్గుబాటి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా నారా భువనేశ్వరి కలిసినట్టు ఆయన తెలిపారు.

## ఆర్థిక సంఘం నిధులు అభివృద్ధికి ఖర్చు చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయితీలలో ఉన్న 15 ఆర్థిక సంఘం నిధులు అభివృద్ధికి ఖర్చు చేయాలని యంపిపి దంతులూరి ప్రకాశం ,జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డిలు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు గ్రామ సర్పంచులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ అధ్యక్షులు దంతులూరి ప్రకాశం అధ్యక్షతన రివ్యూ సమావేశము నిర్వహించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ కనిగిరి మండలమునకు ఉపాధిహామి పథకం క్రింద రూ. 60 లక్షలు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక సంఘం నిధులతో గ్రామములలో లైట్లు, సైడు కాలువలు పనులు, ఇతర పనులు పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ జె.మల్లిఖార్జునరావు, ఈవోపీఆర్డీ ఓ.అన్నమ్మ, సర్పంచులు, పంచాయితీ కార్యదర్సులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశమైన వైసిపి ఇన్చార్జ్ దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం వైసీపి నూతన ఇంచార్జి దద్దాల నారాయణ పరిచయ కార్యక్రమం బుధవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా నూతన ఇన్చార్జి దద్దాల నారాయణను కౌన్సిలర్లకు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఎవరినైతే నిర్ణయిస్తుందో వారి గెలుపు కోసం కృషి చేసేందుకు ప్రతి ఒక్కరం కట్టుబడి ఉన్నామని తెలిపారు. నూతన అభ్యర్థిగా వచ్చిన దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేసే గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, దేవకి సత్యవతి, మాధవి, పసుపులేటి దీప, దేవరాజ్, డి.రాజీవ్, శ్రీరామ్ సతీష్, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, జి.లింకన్, నాయకులు షేక్ కాసింసా, రిజ్వాన కాలక్, దాసరి మురళి, కాజా, పెన్న ఏడుకొండలు, పులి శ్రీనివాసులు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జెడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి,కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, మూలే గోపాల్ రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, గోవర్ధన్ రెడ్డి, దాసరి మురళి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ అహింస సిద్ధాంతం ప్రపంచానికే ఆదర్శనీయం: మంత్రి నాగార్జున



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ అహింస సిద్ధాంతంతో దేశానికి స్వాతంత్ర సాధించారని ఆ సిద్ధాంతం ప్రపంచ మానవాళికే ఆదర్శణీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. చీమకుర్తిలోని జవహర్ హాస్పిటల్ ప్రాంగణంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో జరిగిన మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సభలో పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ చీమకుర్తి లైన్స్ క్లబ్ వారు మహాత్మా గాంధీ వర్ధంతిని పలు సేవా కార్యక్రమాలతో పాటు కుష్టు ఎయిడ్స్ వ్యాధిగ్రస్త కుటుంబాల వారి కొరకు సహాయ శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సభలో పాల్గొన్న మరొక ముఖ్య అతిథి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గాంధీ పుట్టిన రోజు, వర్ధంతి నాడు పేదలకు మేలు కలిగేలా డాక్టర్ జవహర్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషదాయకమని, ఆ క్లబ్‌లో నేను సభ్యురాలుగా ఉన్నందుకు ఆనందంగా ఉందన్నారు.

ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్స్ డిస్టిక్ గవర్నర్ ఎం.కృపానందం మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో చీమకుర్తి క్లబ్ వారు అధిక సంఖ్యలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సేవలను మరింతమంది పేదలకు ఆపన్నులకు మేలు కలిగేలా విస్తృత పరచాలని అన్నారు. మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ మహాత్మా గాంధీ సూచించిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జవహర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితంలోని పలు ఆసక్తికర ఘట్టాలను వివరించారు. ఈ సభకు విచ్చేసిన పూర్వ లైన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.విజయకుమార్ రెడ్డి, చీమకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, లయన్స్ డిస్టిక్ అడ్వైజర్ చలువాది బద్రీనారాయణ, లయన్స్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్ లక్ష్మీనారాయణ మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మారం వెంకారెడ్డి, జెడ్పిటిసి వేమ శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడారు. అనంతరం కుష్టు ఎయిడ్స్ వ్యాధి బాధిత కుటుంబాల వారికి కంచాలు గ్లాసులు బట్టలతో కూడిన కిట్లను అందజేశారు. ఇద్దరు మహిళలకు జీవనోపాధిక కుట్టుమిషన్లను అందించారు స్థానిక యుటిఎఫ్ కార్యాలయానికి మైక్ సెట్ అందజేశారు. మృతదేహాలను ఉంచే మార్చురీ బాక్సు ఉచిత సర్వీస్ కొరకు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉన్నత ప్రతిభ కనబరిచిన ముగ్గురు చీమకుర్తి గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు ట్యాబ్స్ బహూకరించారు. చీమకుర్తిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి బెడ్ షీట్స్ అందజేశారు ఇంకా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జవహర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితంలోని పలు ఆసక్తికర ఘట్టాలను వివరించారు. ఈ సభకు విచ్చేసిన పూర్వ లైన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.విజయకుమార్ రెడ్డి, చీమకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, లయన్స్ డిస్టిక్ అడ్వైజర్ చలువాది బద్రీనారాయణ, లయన్స్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ కోట శ్రీనివాసరావు, లయన్స్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్.లక్ష్మీనారాయణ, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మారం వెంకారెడ్డి, జెడ్పిటిసి వేమా శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, జోన్ చైర్మన్ నూనె అనుదీప్, లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షులు నూనె హేమ సుందరం, కార్యదర్శి ఎస్.అంజిరెడ్డి, కోశాధికారి చలవది పార్థసారథి, గెలాక్సీ క్లబ్ అధ్యక్షులు ముత్యాల ప్రసాద్, ఆలపాటి నరసింహారావు, గోపరుపు చంద్ర శేఖర్, ఏ.రామబ్రహ్మం, ఎస్‌కె బాషా, ఆరోగ్య కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల విద్యా సేవలు మరువలేనివి: డాక్టర్ వంశీకృష్ణ





కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఉద్యోగుల పదవీ విరమణ సహజమని అయితే ఉపాధ్యాయునిగా ఉన్నప్పుడు విద్యార్థులకు చేసిన సేవలు మరువ లేనివని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చాపల వంశీకృష్ణ అన్నారు. మంగళవారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చట్టి వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని ఎం. శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చేపల వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుని సేవలు మరువలేనివని విద్యార్థులను ఎంతో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని పాత్ర గొప్పదన్నారు. ఉపాధ్యాయుల కుటుంబాల ఆరోగ్య సంరక్షణలో శ్రీరాం హాస్పిటల్ ఎల్లప్పుడు సుముఖంగా ఉంటుందన్నారు. 37 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘకాలం పనిచేసి అనేక విద్యా సేవలు అందించిన చట్టి వెంకటేశ్వర్లు భార్య మాజీ ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి కుటుంబాన్ని ఎంతో ఘనంగా కొనియాడారు. గుల్లపల్లి, వల్లూరు, అద్దంకి, పెట్లూరు, కొత్తపట్నం జడ్.పి.హెచ్.ఎస్‌ల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పని చేశారు. అతనితో పాటు వివిధ పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో హాజరై అతని సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అతని భార్య అరుణకుమారి మాట్లాడుతూ విద్యా, ఆర్థిక పరంగా, విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి మా కుటుంబం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం వారి కుటుంబాన్ని సతీసమేతంగా పలురూ ఉపాధ్యాయులు ముఖ్య అతిధులు ఎంతో ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని ఎం. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్ల గలిగి నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరో హించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి వై వెంకట్రావు ఏపీటీఎఫ్ నాయకులు సుబ్బారావు అల్లూరు, గవండ్ల పాలెం హెచ్‌ఎం సుబ్బారావు, శ్రీనివాసరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, శరత్చంద్ర, తిరుపతయ్య, జిలాని, తెలుగు ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో సాంస్కృతి కార్యక్ర˘మాలు నిర్వహించారు. అనంతరం చట్టి వెంకటేశ్వర్లు తో పనిచేసిన పాఠశాలల ఉపాధ్యాయులు బంధు వులు స్నేహితులు కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేశారు.

# అండగా ఉంటాం: నారా భువనేశ్వరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: నిజం గెలవాలి కార్యక్రమం పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా.చంద్రబాబు నాయుడు సతీమణి నారా.భువనేశ్వరికి కందుకూరు నియోజకవర్గం ప్రజలు నీరాజనం పలికారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, మహిళలు, కార్యకర్తలు తరలివచ్చి, నారాభువనేశ్వరి వెంట కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగరాయకొండ హైవే వద్దకు భువనేశ్వరి చేరుకోగానే నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు ఆమెకు బొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు భువనేశ్వరిని శాలువాలతో సత్కరించారు. అదిగో అన్నగారి కూతురు అంటూ ఆమెను పలకరించేందుకు సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. అనంతరం కరేడు ర్యాంపు మీదుగా మండలంలోని, కరేడు పంచాయతీలోని టెంకాయ చెట్లపాలెం గ్రామానికి బయలుదేరారు. మధ్యలో రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, కరేడు, కొత్తపల్లెపాలెం గ్రామాలలో మహిళలు రోడ్డు కిరువైపులా నిలబడి ఆమెను చూసేందుకు బారులు తీరారు. మధ్యలో భువనేశ్వరి కాన్వాయ్‌ను ఆపి అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగుతుండగా, మహిళలు ఆమెపై పువ్వులు చల్లుతూ స్వాగతం పలికారు. టెంకాయచెట్ల పాలెంలో గతంలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో మనస్థాపానికి గురై ప్రాణాలు విడిచిన టెంకాయ చెట్లపాలెం గ్రామానికి చెందిన వాయిల సుందరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. ముందుగా సుందరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. సుందరరావు భార్య,పిల్లల యోగక్షేమాలు తెలుసుకొని, ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పిల్లల చదువులతో పాటు,వారి భవిష్యత్తుకు పార్టీ సహకారం అందిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా 3 లక్షల చెక్కును సుందర్ రావు భార్యకు అందించారు. అలాగే ఆత్మకూరులో మృతి చెందిన ఎండ్లూరి.చిన్న కోటయ్య సతీమణికి 3 లక్షల రూపాయులు చెక్కును అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకురాలు పి.అనురాధ, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమ కుమారి, నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌గా శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు



గిద్దలూరు, మేజర్ న్యూస్: నగర పంచా యతీ కమిషనర్‌గా విధులు నిర్వ హిస్తున్న వై రామకృష్ణయ్య రిలీవ్ కావటంతో గిద్దలూరుకు నూతన కమిషనర్‌గా ఉయ్యాల శ్రీనివాసరావు బుధవారం నగర పంచాయతీ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## నగర పంచాయతీ చైర్మన్ కలిసిన నూతన కమిషనర్ శ్రీనివాసులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ చైర్మెన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు నగర పంచాయతీ నూతన కమిషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు నెల్లూరు జిల్లా నాయుడుపేట నుండి గిద్దలూరు కమిషనర్‌గా బదిలీపై వచ్చినేడు కార్యా లయంలో బాధ్యతలు స్వీకరించిన ఉయ్యాల శ్రీనివాసరావు, గిద్దలూరు నగర పంచాయితీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్యాని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి నూతనంగా నియామకమైన కమిషనర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజ నేయులు, గిద్ద



లూరు పట్టణ బీజేపీ అధ్య క్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు కొప్పురపు నాగేశ్వర రావు, పట్టణ బీజేపీ జనరల్ సెక్రెటరీ మునగనూరి రామకృష్ణ, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది, పట్టణ ప్రజా సమస్యలు త్వరిత గతిన పరిష్కరించాలని కోరడం జరిగింది.

## సబ్ జైలు ఆకస్మిక తనిఖీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆకస్మిక తనిఖి సబ్ జైల్ గిద్దలూరులోని సబ్ జైల్‌ను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. 9 మంది మగ ఖైదీలు, 1 ఆడ ఖైదీ ఉన్నారు. వారి కేసు వివరములు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కేసులో న్యాయవాదిని నియమించుకొనే ఆర్థిక స్థోమత లేని వారికి ఉచితంగా మండల న్యాయ సేవాధికారసంస్థ ద్వారా న్యాయ వాదిని నియమిస్తామని



తెలిపారు. క్షణికావేశంలో చేసే తప్పులకు మీరు జైల్ కు రావాల్సి వచ్చిందని, అందువలన మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇక మీదట ఇలాంటి తప్పులు చేయవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో జైల్ ఇంచార్జి సూపరెండేంట్ రవీంద్రనాధ్ న్యాయవాదులు ఎం.పిచ్చయ్య, యస్.కె.ఫాజిల్,కె.జనార్దన్ పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఈ రోజు వీధి బాలల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు లోని అర్బన్ కాలనీ నందు ప్యానల్ న్యాయవాధులు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అందరు పిల్లలను బడికి పంపించవలెనని తల్లిదండ్రులకు న్యాయవాదులు తెలిపారు. వీధి బాలలు ఎవరైనా ఉన్న, చదువుకు దూరంగా ఉన్న పిల్లలు ఉంటే మాకు తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.పిచ్చయ్య, యస్.కె.ఫాజిల్, కె.జనార్దన్, కోర్ట్ కానిస్టేబుల్ ఏ.ప్రసాద్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురు అరెస్టు

### - 200 మద్యం సీసాలు, రెండు వాహనాలు స్వాధీనం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం మద్యపాన ప్రియులకు అందుబాటులోనే ప్రభుత్వ మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే వారు వ్యక్తిగత సంపాదన అలవాటు పడి గ్రామాల్లోని బెల్ట్ షాపుల వారికి విక్రయిస్తుండగా ఎర్రగొండపాలెం ఎక్సైజ్ శాఖ ఎక్సైజ్ స్పెషల్‌ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు బుధవారం దాడి చేసి రెండు వందల మద్యం బాటిలను రెండు మోటార్ బైక్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. త్రిపురాంతకంలోని హైవే రహదారిలో ఎడమవైపు గల ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న గుమ్మ అంజయ్య సేల్స్ మాన్‌గా పనిచేస్తున్న మరో ఇద్దరు పులగొర్ల నరసింహులు, కొండ్రు రామారావులతో పాటు బెల్ట్ షాపు నిర్వహించే దూదేకుల మీరావలి అనునతను మద్యం బాటిల్ తరలిస్తుండగా దాడి చేసి మద్యం బాటిల్లను వాహనాలను స్వాధీనం



చేసుకున్నామని వారిపై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై వై.మోహన్, కానిస్టేబుల్స్ సి.రమేష్, ఎస్.శ్రీనివాసులు పాల్గొన్నట్లు ఆయన తెలి పారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమంగా మద్యం దుకాణాలను నడుపుతున్న వారి వివరాలు తెలియజేస్తే వారి పేర్లను తాము గోప్యంగా ఉంచుతామని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగజేయమని అక్రమ మద్యం విక్రయదారుల వివరాలను ఎర్రగొండపాలెం ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్‌కు సమాచారం తెలియజేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఎర్రగొండపాలెం పరిధిలోని మండలాలలోని ప్రజలను కోరారు. సమాచారం తెలిపిన వారికి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎలాంటి సమస్యలు ఉండవని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: అనంతపురం అమరావతి హైవే ప్రధాన రహదారిలోని త్రిపురాంతకం మండలం మేడపి టోల్ ప్లాజా వద్ద బుధవారం మార్కాపురం రవాణా శాఖ అధికారి అల్లం మాధవరావు తనిఖీలు నిర్వహించి మూడు కేసులు నమోదు చేసినట్లు మాధవరావు తెలిపారు. ఈ




సందర్భంగా హైవే ప్రధాన రహదారిలో వచ్చే పోయే వాహన చోదకులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీల్ వాహనాల చోదకులు సీటు బెల్టు ధరించాలని వాహనదారులకు సూచించారు. గూడ్స్ వెహికల్స్‌లో ప్రయాణికులను ఎక్కించుకొనరాదని రోడ్డు ప్రమాదాల జరగకుండా ఉండేందుకు భద్రతపై వాహనాలకు రేడియం స్టిక్కర్లు కూడా అతికించారు. అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ బి.అమర్ నాయక్, నేషనల్ హైవే ఇంజనీర్లు మల్లికార్జున రెడ్డి, ఏఎస్ఐ మొహిద్దిన్, పోలీస్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రూ.28.64 లక్షల మిగులు బడ్జెట్‌కు

## చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక బడ్జెట్ సమావేశమునకు సంబంధించి రానున్న ఆర్థిక సంవత్సరం2024-25 నకు వివిధ పద్దుల క్రింద వచ్చు ఆదాయ వ్యయములను అంచనా వేసి అంచనా ఆదాయమును ప్రణాళికబద్ధంగా రాబట్టుట కొరకు మరియు వ్యయమును సమతుల్యంగా ఖర్చు చేయుటకు తయారు చేసిన 2024-25 సంవత్సరం బడ్జెట్ అంచనా రెవిన్యూ ఆదాయము రూ.6,36,03,000లు మూల ధన ఆదాయము రూ.10,70,00,000లు, వెరసి మొత్తం రూ.17,06,03,000లు, రెవిన్యూ ఆదాయము రూ.5,82,64,000లు, మూల ధన వ్యయము రూ.10,94,75,000లు వెరసి మొత్తం రూ.16,77,39,000లు మిగులు బడ్జెట్ రూ.7,48,53,578లకు కౌన్సిల్ వారు ఆమోదించారన్నారు. మున్సిపల్ సాధారణ సమావేశము నందలి 7 అంశములు చైర్ పర్సన్, గౌరవ సభ్యుల ద్వారా ఆమోదించడం జరిగింది. రాష్ట్ర ఎలక్షన్ బదిలీలలో భాగంగా చీమకుర్తి పురపాలక సంఘం నందు ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేయుచున్న షేక్ ఫజులుల్లా ఆత్మకూరు పురపాలక సంఘం నకు బదిలీ అయినందున వారికి వీడ్కోలు, వారి స్థానంలో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుండి చీమకుర్తి పురపాలక సంఘమునకు నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన యన్.ఈశ్వర్ రాజుకి ఆహ్వాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ మెంబెర్లు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కారం చూపాలని బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష కోరారు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక రెవెన్యూ కాంప్లెక్స్ ఆవర ణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు ప్రతి శాఖ అధికారులు వారి పరిష్కరించడంలో చల్లగా



చూపాలని బాధితులకు న్యాయం జరిగే దిశగా ఆలోచన చేయాలని కోరారు నిన్నటి వరకు జెకెసి పోర్టల్ ద్వారా 348 అర్జీలు వచ్చినట్లు కేవలం రెండు అర్జీలు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని మిగతా వాటిని పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు నెహ్రు నగర్ కాలనీ వాసులు సొసైటీ పంట పొలాల కు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు సంతమాగులూరు లో జరిగిన ఈ కార్యక్రమానికి మొత్తం 34 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు అద్దంకి వైసిపి ఇన్చార్జి పాణ్యం చిన్న హనీమిరెడ్డి వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కొంగలవీడులో రోడ్డు మరమ్మత్తులు పనులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీలో గల ఎస్టీ కాలనీ, బీసీ కాలనీకి సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్డు ద్వారా రాకపోకలు ఇబ్బందుల గురించి గ్రామ సర్పంచి లక్ష్మీప్రసన్న భర్త రాజభూపాల్ దగ్గర ఉండి 20 అడుగుల రింగ్ కాల్వలాగా ఏర్పాటు చేసి సంబంధించిన క్లీన్ అండ్ గ్రీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: తాళ్ళూరు మండలం వెలుగు వారి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఏఏ) ను బుధవారం మండల విద్యాశాఖ అధికారి -2 సుధాకర్ సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. అనంతరం మధ్యాహ్న భోజన పథకం, నాడు నేడు పనులు , పాఠశాల పరిసరాలు వంటి అన్ని విషయాలను పరిశీలించారు.

## గంగమ్మకు పూజ చేసిన నారా భువనేశ్వరి

తాళ్ళూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగ భవాని అమ్మవారికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోసనా గురు బ్రహ్మం, ఈఓ పి.కార్తిక్ స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వదించారు. అలాగే ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనార్దన్ రావు జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారి పీ.కార్తీక్ అమ్మవారి పట్టు వస్త్రాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ రికార్డ్ అసిస్టెంట్



కే.శ్రీనివాసరావు ఆలయ పూజారి ప్రకాష్ రావు, విజయలక్ష్మి, జనసేన వీర మహిళ మారాబత్తుల సుజాత, యాతం శ్రీను పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో విజయం సాధించాలి



చీరాల రూరల్, మేజర్ న్యూస్: క్రీడాకారులు స్ఫూర్తితో విజయం సాధించాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి సూచించారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్లో బుధవారం షూటింగ్ బాల్ పోటీలకు కరణం బలరాం ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ పోటీ తత్వంతో క్రీడలు ఆడాలని, క్రీడాకారుల మధ్య స్నేహ భావం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ మల్లెల లలితా రాజశేఖర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకోటి శ్రీనివాసరావు, జిల్లా షూటింగ్ బాల్ ప్రెసిడెంట్ ఇస్తర్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# దర్శి నుంచే పోటీచేస్తా

- తనను నమ్ముకున్న వారికి అన్యాయం జరిగితే సహించిదే లేదు
- సొంత పార్టీ వాళ్ళ బిల్లులు ఆపటం, సొంత పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం నాయకత్వ లక్షణం కాదు
- రెండు రోజులలో కార్యాచరణను ప్రకటిస్తా
- కార్యకర్తల సమావేశంలో ఎమెల్యే మద్దిశెట్టి



దర్శి, మేజర్న్యూస్: దర్శి ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ దర్శిలో తన నివాసంలో తన సోదరులు శ్రీధర్, రవీంద్ర, వాసు కార్యకర్తలు సమావేశంను బుధవారం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో ఒక్కటే వర్గం ఉందన్న వ్యక్తి సొంత పార్టీ నాయకులు బిల్లులు ఆపటం ఏంటని, కార్యకర్తలపై అక్రమంగా అట్రాసిటీ కేసులు పెట్టించడం నాయకత్వ లక్షణం కాదని ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. తమ అభిమానులు, వైకాపా కార్యకర్తలు కోసం, తనను నమ్మిన వారి కోసం ఎంత పోరాటానికి అయిన సిద్దమని అన్నారు. వైకాపా కార్యకర్తలు కోసం ఎవ్వరు ఇబ్బంది పెట్టిన సహించిది లేదన్నారు. తన ముఖ్య అనుచరులతో తన పేరు ఒంగోలు యంపి అభ్యర్థిగా పరిశీలనలో ఉందని, టికెట్ రాని పక్షంలో దర్శి నుండే పోటీ చేస్తానని అన్నారు. ఏ పార్టీ నుండి పోటీ చేసేది అనేది స్పష్టతగా చెప్పలేదు. తనను నమ్ముకున్న వారి కోసం ఎంతటి పోరాటానికి అయిన సిద్ధమేనని అన్నారు.

**మద్దిశెట్టికి ఘన స్వాగతం...**

దర్శి ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్కు వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. శంకరాపురం వద్దకు ఎదురు వెళ్లి స్వాగతం పలికి 50కార్లుతో ర్యాలీగా దర్శికి చేరుకొని గజమాలతో ఎమ్మెల్యే వేణు గోపాల్ను కార్యకర్తలు సన్మానించారు.

## పార్టీ మీకిచ్చిన బాధ్యతలు నిర్వర్తించాలి

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మీ కిచ్చిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించాలని నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ ప్రొఫెనల్ విభాగానికి నియామకం కాబడిన నాయకులు ఎంఎం కొండయ్యను కలుసుకుని పుష్ప గుచ్చం అందజేసి, కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ పార్టీ విజయం లో మీ వంతు పూర్తి కృషి నియోజకవర్గంలో ఉండాలని ఆకాంక్షించారు. ఎంఎం కొండయ్యను కల్సిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన శివసాంబమూర్తి, నియోజక వర్గ అధ్యక్షుడు గుంటి నాగమల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గుజ్జారి కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కట్టెం వంశీకృష్ణ, చీరాల మండల అధ్యక్షుడు దోని కనకరాజు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొండి కందుకూరు పాఠశాలకు 50,000 వితరణ

- గ్రామానికి అండగా ఉండాలనేది భావన కావలి జవహర్ భారతి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాయి మాల్యాద్రి

కందుకూరు,మేజర్న్యూస్: మండలంలోని కొండికందుకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాఠశాలలో గ్రామ పూర్వ విద్యార్థి, ప్రస్తుత కావలి జవహర్ భారతి కాలేజ్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న డాక్టర్ రాయి మాల్యాద్రి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 50,000 బ్యాంక్ డిపాజిట్ చేశారు. వచ్చే వడ్డీతో ప్రతిసంవత్సరం రిపబ్లిక్ డే దినోత్సవం నాడు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన పుస్తక సామాగ్రిని అందజేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా దాత మాల్యాద్రి మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి ఏదో ఒక సహాయం చేయాలని పూర్వ విద్యార్థిగా అనేకమందిని ఆదర్శంగా తీసుకొని తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆర్థిక సహాయాన్ని చేసినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో అనేకమంది ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారని వారందరిని ఆదర్శంగా తీసుకుని సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇకముందు కూడా గ్రామానికి ఏ అవసరం వచ్చిన తన సహాయం తప్పనిసరిగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామములో బంధువులను, మిత్రులను, శ్రేయోభిలాషులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అంతేకాక గ్రామం చాలా అభివృద్ధి చెందిందని గ్రామంలో నెలకొల్పిన ప్రభుత్వ భవనాలు చూస్తే చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అభివృద్ధి అంతా మా అల్లుడు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరగటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య మాట్లాడుతూ ఇంత చదువుకొని మంచి ఉద్యోగంలో స్థిరపడినప్పటికీ గ్రామ మూలాలు మరిచిపోకుండా సహాయ సహకారాలు అందించడం అతని నిరాడంబరతకు నిదర్శనం అన్నారు. ఇలాంటి దాతలను చూసి అనేక మంది స్ఫూర్తిగా తీసుకొని సహాయ సహకారాలు గ్రామ అభివృద్ధికి అందించాలని కోరారు. ఈ సందర్భంగా దాత మాల్యాద్రికి బ్రహ్మయ్య గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారులు ప్రసాద్, సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ రావు, కరేటి వెంకటేశ్వర్లు అంగన్వాడీ సూపర్వైజరు ప్రభావతి, గ్రామ పెద్దలు, విశ్రాంత వార్డెన్ బివి, సీనియర్ ఉపాధ్యాయులు మోహనరావు, బక్కముంతల కోటేశ్వరరావు, గుమ్మా శ్రీను, గేరా చిరంజీవి .ప్రభాకర్ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.అనంతరం పాఠశాలవిద్యార్థులకు పుస్తక సామాగ్రి దాత అయిన డా. రాయి మాల్యాద్రి ని ఇరువురు మండల విద్యాధికారులను, సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.





## వికలాంగులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలి





దర్శి, మేజర్న్యూస్: రాష్ట్రంలోని వికలాంగులకు 5వేలు రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర విభిన్న ప్రతిభ వంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నారా భువనేశ్వరికి వినతిపత్రంను అందచేశారు. దర్శి నియోజక వర్గంలో నిజం గెలవాలి యాత్ర లో టిడిపి అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి దర్శి నియోజకవర్గంలో పర్యటించారు. వచ్చేది టిడిపి ప్రభుత్వ మేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి తర్వాత విభిన్న ప్రతిభావంతులకు గృహాలు మంజూరు చేయాలని రాష్ట్ర సెక్రటరీ సందు వెంకటరావు భువనేశ్వరికి వినతిపత్రం ను అందచేశారు. విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసేకెళ్తానని హామీ ఇచ్చారు. ఆమెను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పుట్టినరోజు వేడుకల్లో కరణం బలరాం, హానిమిరెడ్డి





బల్లికురవ, మేజర్న్యూస్: మండల పరిధిలోని కొప్పెరపాడు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మక్కెన రామారావు మనవడు వర్షిత్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పానెం హానిమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి వర్షిత్ను ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో కొమ్మినేనివారిపాలెం సొసైటీ అధ్యక్షులు దరిశి రామకృష్ణయ్య, ఎస్ఎల్ గుడిపాడు సర్పంచ్ పసల అంజలి నాగేశ్వరరావు, ఏల్చూరి రవీంద్ర బాబు, జేసిఎస్ మండల కన్వీనర్ టి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాళ్లపాలెంలో అమ్మవారి గ్రామోత్సవం

జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ధర్మ ప్రచారం వారు చాలా



భాగంగా ఆరవ రోజున బుధవారం కొండెపి మండలం జాళ్లపాలెంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం ఆలయంలో బ్రహ్మోత్సవం కార్యక్రమం నిర్వహించినట్టు కామేపల్లి పోరాడమ్మ దేవస్థానం ఆలయ ఈవో ఆర్ శివశంకర్ తెలిపారు. ఈ గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని మొక్కులు చెల్లించినట్లు ఈవో తెలిపారు.

## ఖాళీ పోస్టులన్నింటికీ నోటిఫికేషన్ ఇవ్వాలి

చీరాల, మేజర్న్యూస్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మొత్తం డీఎస్సీ పోస్టులకు నోటిఫికెన్ విడుదల చేయాలని రాష్ట్ర డీవైఎఫ్ కార్యదర్శి గుమ్మల రామన్న డిమాండ్ చేశాడు. స్థానిక డీవై ఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామన్న మాట్లాడుతూ డీవైఎఫ్ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేం దుకు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని, వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని గుర్తు చేశారు. యేళ్ళ తరబడి కోచింగ్ సెంటర్ల చుట్టూ ప్రదక్షణ చేస్తున్న నిరుద్యోగులు నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో వారి పరిస్థితి అగమ్యగోచరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 25వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యదర్శి పి సాయిరాం, నాయకుడు భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



## నిబద్ధతతో విధులు నిర్వర్తించారు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: హోంగార్డు జీవీ మహేశ్వరరెడ్డి నిబద్ధతతో తనకు అప్పగించిన విధులను నిర్వర్తించేవాడని ఎస్పీ వకుల్ జిందాల్ కొనియాడారు. ఉద్యోగ విరమణ చెందుతున్న మహేశ్వరరెడ్డి దంపతులకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించగా ఎస్పీ వకుల్ జిందాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరరెడ్డి దంపతులను పూలమాలలతో, పుష్ప గుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ఎండిహెచ్ ప్రేమ్కుమార్, హోంగార్డు ఆర్ఐఎల్ గోపీనాథ్, అడ్మిన్ ఆర్ఐఎల్ మన్మధరావు, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అస్వస్థతకు గురైతే పరీక్షలు తప్పనిసరి




చీరాల, మేజర్ న్యూస్: ఎవరైన అస్వస్థతకు గురైతే తప్పని సరిగా పరీక్షలు చేయించు కోవాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కమలాకర్ మరియు డాక్టర్ నవీన్ కుమార్ లు సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి సహకారంతో బుధవారం స్థానిక శ్రీకామాక్షి కేర్ హాస్పటల్లో అధినేత తాడివలస దేవరాజు సూచనల మేరకు గుండె మరియు రెటీనా సమస్యల పరిష్కారానికి ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ కొసరాజు కమలాకర్ మరియు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నవీన్కుమార్, సీనియర్ ఆత్మలిక్ ఆఫీసర్ తాడివలస కుమార్లు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం రక్త పరీక్షలు, ఈసీజీ, గుండె పరీక్షలను ఉచితంగా చేసి, ఉచితంగా మందులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు తదితర రోటరీ క్లబ్ సభ్యులు, హాస్పటల్ సిబ్బందున్నారు

## నూతన కమిషనర్ ని కలిసిన కందుకూరు వైఎస్ఆర్సిపి నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా కృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కమీషనర్‌ను వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు అయ్యన్న, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు శ్రీధర్, యువ నాయకులు రహీం, పట్టణ మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి, జిల్లా నాయకులు పిడికిటి శంకర్, కాంట్రాక్టర్ బికారి, వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు రూ .28,216 విరాళం



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు కోవూరు గ్రామ సర్పంచ్ ఆవుల మాధవరావు తన తండ్రి ఆవుల మాలకొండయ్య జ్ఞాపకార్థం రూ 28,216 లు దేవస్థానం కమిటీ సభ్యులు నల్లబోతుల మురళీ,కాటా చెంచురామయ్య లకు నగదు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు దేవస్థానం కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కలిసికట్టుగా టిడిపిని గెలిపించుకుందాం

- మాజీ ఎంపీపీ ఆవులతో బేటీ అయిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో అందరం కలిసికట్టుగా పనిచేసే టిడిపిని గెలిపించుకుందామని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బొట్లగూడూరు పంచాయతీలోని పాబోలువారిపల్లి గ్రామంలోని మాజీ ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు స్వగృహంలో ఆవుల నాగేశ్వరరావుతో పువ్వాడి వెంకటేశ్వర్లు బుధవారం భేటీ అయ్యారు. ఎన్నికలకు 70 రోజుల సమయం మాత్రమే ఉందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ అడుసుమల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

## జై జనం పార్టీ సమాయత్త సభ కరపత్రం ఆవిష్కరణ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక అంబేద్కర్ నగర్ నందు గల జై జనం పార్టీ కార్యాలయంలో బుధవారం జై జనం పార్టీ సమాయత్త సభ జరుగుతుందని కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా జై జనం పార్టీ అధ్యక్షుడు చెల్లి బాలకృష్ణ



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా బత్తిని రాంబాబు మాట్లాడుతూ త్వరలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో నన్ను సంతనూతలపాడు నియోజకవర్గం జై జనం పార్టీ తరపున అభ్యర్థిగా నియమించారన్నారు. ఈనెల 4వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు సంతనూతలపాడులో జరుగు సభను ప్రజలు, యువకులు, మహిళలు అభిమానులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుంచాల కోటేశ్వరరావు, పి.కిషోర్, ఎం. హరిబాబు, ఎన్.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలి

### కళాశాల వసతి గృహం తనిఖీ, సిబ్బందికి సూచనలు చేసిన సీనియర్ సివిల్ జడ్జి



అద్దంకి, మేజర్ న్యూస్: విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్ అన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు లో గల కళాశాల విద్యార్థినుల వసతిగృహం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి బాబూనాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమ బాధ్యత న్యాయశాఖ పర్యవేక్షిస్తుందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండి రానున్న వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని శ్రద్ధగా చదువుకోవాలని, మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థినులు మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, ఒకరికొకరు స్నేహంగా మెలగాలని అన్నారు. అనం తరం హాస్టల్ గదులను, విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను, వంటగదిని పరిశీలించారు. భవనంలో ఉన్న అసౌకర్యాలను గుర్తించిన న్యాయమూర్తి వాటి పరిష్కారానికి వెంటనే భవన యజమానితో మాట్లాడాలని హాస్టల్ నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కరి రామకృష్ణారావు ఉన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే కందుకూరులో పోటీచేస్తా: బొట్ల రామారావు

- అధిష్టానం పరిశీలనలో తన పేరు ఉంది
- తన కార్యక్రమంపై కందుకూరు నాయకులకు సమాచారం ఇచ్చా
- ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి తమ పార్టీ వ్యక్తి తాను మేము అంతా ఒక్కటే



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు వైకాపా ఇన్‌చార్జ్ విషయంలో పలువురి పేర్లతోపాటు తన పేరు కూడా పరిశీలనలో ఉందని వైకాపా అధిష్టానం అవకాశం ఇస్తే కందుకూరు నుంచి పోటీ చేస్తానని వైకాపా బీసీ విభాగం జోన్ 5 ఇన్‌చార్జ్ బొట్లరామారావు అన్నారు. బుధవారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ నిజం గెలవాలి అనిపేరిట నారా భువనేశ్వరమ్మ చేస్తున్న కార్యక్రమం అబద్దం గెలవాలి అన్నట్లు ఉందని ఎద్దేవ చేశారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది వైకాపా అని పేర్కొన్నారు. భువనేశ్వరి నిజం కావాలి కార్యక్రమం, చంద్రబాబునాయుడుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేస్తూ నేడు రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నాశనం అయ్యేందుకు చంద్రబాబునాయుడు కారణం అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచినది చంద్రబాబు నాయుడు కాదా ఎప్పుడు బలహీనవర్గాలకు చంద్రబాబు అండ అందించిన దాఖలాలు లేవని గత ప్రభుత్వ సమయంలో ఇచ్చిన 119 హామీలు అటకెక్కించిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. పాదయాత్రలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల మేరకు 99 శాతం అమలు చేశారన్నారు. కందుకూరు పోటీ విషయంలో తన పేరు పరిశీలన ఉందని అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తామన్నారు. అందరిని కలుపుకొని వెళుతామని తెలిపారు. కందుకూరు విలేకరుల సమావేశం ఏర్పాటులో స్థానిక నాయకులకు సమాచారం ఇచ్చారా అ ని విలేకరులు అడగ్గా తన పార్టీ క్యాడర్, నాయకులకు సమాచారం ఇచ్చామని వారు వారి పనిలో ఉన్నారు అన్నారు. ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి సమాచారం ఉందా అని అడగ్గా ఎమ్మెల్యే తమ పార్టీ వ్యక్తి అని ఆయన తాము అంతా ఒక్కటే అని బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చిరంజీవిరెడ్డి, పులిచర్ల వెంకటరామిరెడ్డి, వైకాపా వర్గీయులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ దాత బత్తిని



పొదిలి మేజర్ న్యూస్: దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ బత్తిని వెంకట నరసింహారావుని అత్యంత అరుదైన భారత సేవరత్న అవార్డు జనవరి 28వ తారీకు తాసుబెల్లి ఫౌండేషన్ ద్వారా వచ్చిన విషయం తెలిసింది దీనిని పురస్కరించుకొని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ లోని దాత పెరమసాని నాగేశ్వరరావు మరియు వారి కుటుంబ సభ్యులు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ బత్తిని వెంకట నరసింహారావుని సత్కరించడం జరిగింది.

## మున్సిపల్ కమిషనర్ కు తెదేపా కౌన్సిలర్ల సన్మానం



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులను తెదేపా కౌన్సిలర్లు బుధవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఆదేశాల్లో భాగంగా కమిషనర్ శ్రీనివాసులు తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం విధుల నుంచి రిలీవ్ అవుతున్నట్లు కమిషనర్ ప్రకటించడంతో తెదేపా కౌన్సిలర్లు బుధవారం ఉదయం కమిషనర్ శ్రీనివాసులును కలిసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో తెదేపా కౌన్సిలర్లు అత్తులూరి రమేష్ బాబు, కంపా రజిని, రంగిశెట్టి సుభాషిని, జహీరా ఉన్నారు.

## దూదేకుల నూర్ భాషాల సమస్యల పరిష్కారానికి కృషి

పొదిలి, మేజర్ న్యూస్: దూదేకుల నూర్ భాషాలు ఐక్యంగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి సంగం తోడ్పాటు తీసుకోవాలని ఆ సంఘం జిల్లా



అధ్యక్షులు షేక్ మీరావాలి అన్నారు బుధవారం పొదిలి పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఓ.ఎం.పీరా ప్రత్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మీరావాలి మాట్లాడుతూ కార్యవర్గాలకు ఎన్నిక అయ్యే సభ్యులు దూదేకుల నూర్ భాషాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు అనంతరం మీరావళిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏ బాదుల్లా వాడపల్లి మస్తాన్, చెట్లూరి మీరావాలి, షేక్ ఇస్మాయిల్ గౌరవ అధ్యక్షులు ఎస్.కె మీరా మొహిద్దీన్ జిల్లా కార్యదర్శి ఎస్కే కాసిం కోశాధికారి ఎస్కే మురళి బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ జిల్లా మాజీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## వాడరేవు నాయకులతో యువనేత



చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేత యం గౌరీ అమర్నాద్ వాడరేవు నాయకులతో సమావేశమయ్యారు. మండలంలోని వాడరేవు గ్రామంలో బుధవారం ఆ గ్రామ నాయకులను కలుసుకుని మాట్లాడారు. ఈ సందర్భంగా గౌరీ అమర్నాధ్ రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు మన వంతు పూర్తి కృషి చేయాలని చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో చిప్పల లక్ష్మి, చిప్పల వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ బాబురావు, మేక చిన్న సోమయ్య, అల్లరి మునయ్య, వాసుపల్లి శ్రీను, ఎరిపిల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల సమక్షంలో వైకాపా ముఖ్య నాయకులు చేరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు 38వ డివిజన్‌కు చెందిన కొట్టె వెంకటేశ్వర్లు, 29వ డివిజన్‌కు చెందిన పోతంశెట్టి దుర్గాప్రసాద్‌తో పాటు సుమారుగా వంద కుటుంబాలు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో తెదేపాలోకి చేరారు. వారికి జనార్దన్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2024లో ఒంగోలు ఎమ్మెల్యేగా మావంతు గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు అభివృద్ధి కోసం మీరంతా పార్టీలోకి రావడం చాలా సంతోషకరమని, మీకు ఎప్పుడూ అందుబాటులో వుంటానని, ఏ అవసరం వచ్చిన రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కమ్మ వెంకటేశ్వర్లు, బండారు మదన్, షైక్ కపిల్ బాషా, పసుపులేటి సునీత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన తహసీల్దార్‌కు ఘన సన్మానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక తహసీల్దార్ పిన్నిక మధుసూదానరావు బుధవారం జరిగిన బదిలీలలో ప్రకాశం జిల్లా నుండి గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా చీమకుర్తి మండలంలోని విలేకర్లు అందరికీ ఆత్మీయ సమావేశం తహసీల్దార్ పిన్నిక మధుసూదన రావు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంకు చీమకుర్తి మండలంలోని విలేకరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







## గ్రామస్థాయిలో యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి క్రీడాపోటీలు**

**ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్, నగర మేయర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామ స్థాయి నుండి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, వారిలోని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం ఒంగోలు మిని స్టేడియంలో "ఆడుదాం ఆంధ్ర" జిల్లా స్థాయి క్రీడలను జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, నగర మేయర్ గంగాడ సుజాతతో కలసి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సంధర్భంగా జిల్లాకలెక్టర్, నగర మేయర్, జాతీయ జెండాను, శాప్ క్రీడా జెండాను, ఆడుదాం ఆంధ్ర జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, క్రీడా కారుల నుండి క్రీడా వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి క్రీడల్లో యువతను ప్రోత్సహించి వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర వంటి వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈకార్త్రమంలో క్రికెట్, వాలీ బాల్, కబడీ, ఖోఖో, బ్యాట్మింటన్ వంటి 5 అంశాల్లో బాలికలకు, బాలురలకు వేరు వేరుగా గ్రామస్థాయి నుండి మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం నుండి జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గస్థాయిలో గెలుపొంది జిల్లాస్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనే క్రీడా కారులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా నియోజకవర్గాల వారీగా నోడల అధికారులను ఏర్పాటుచేసి అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్నీ రంగాలతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభను కనుబరిచి మంచి క్రీడాకారులుగా ఎద గాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందిచడం జరిగిందన్నారు. నవంబరు 26వ తేదీ నుంచి జరుగుచున్న గ్రామ/వార్డు, మండల, నియోజక వర్గ స్థాయి క్రీడల్లో గెలుపొంది జిల్లా స్థాయి వరకు రావడం సంతోషకరమన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్స్, నగదు పురస్కారాలు అందచేయడం జరుగుతుందన్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర మరియు అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని నగర మేయర్ క్రీడా కారులకు సూచించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను, నగర మేయర్ సుజాతను, జడ్పీ సిఇఓ జాలి రెడ్డిలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరపున శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వాలీ బాల్ ఆటను ఆడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ జాలిరెడ్డి, డీఎస్డిఓ రాజరాజేశ్వరి, అడుదాం ఆంధ్ర డిస్ట్రిక్ట్ అంబాసడర్స్ షేక్ ఇమామ్‌షా, జి.భక్తిధృవుడు, మనోజ్‌సాయి, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గాల కో- ఆర్డినేటర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## భువనమ్మ పర్యటనలో గోరంట్ల మార్క్

**పార్టీ కార్యక్రమాల్లో ముందుంటున్న రవికుమార్**

**దర్శిలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు**

**గంగవరంలో 3 వేల మందికి భోజన ఏర్పాట్లు**



దర్శి, మేజర్‌న్యూస్: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనమ్మ చేపట్టిన నిజం గెలవాలి యాత్రకు హర్షిణి విద్యాసంస్థల అధినేత, దర్శి నియోజకవర్గం టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్ భారీగా ఏర్పాట్లు చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో తట్టుకోలేక మృతి చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించటానికి నారా భువనేశ్వరి దర్శికి వచ్చారు. గోరంట్ల రవికుమార్ దగ్గరుండి భువనమ్మ పర్యటనను విజయవంతం చేశారు. దర్శి పట్టణంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. తాళ్లూరు మండలం గుంటిగంగవరంలో 3వేల మందికి భోజన ఏర్పాట్లు చేశారు.

గతంలో జరిగిన లోకేష్ యువగళం పాద యాత్ర, చంద్రబాబు చేపట్టిన ప్రాజెక్ట్‌ల సందర్శనలో కూడా గోరంట్ల రవికుమార్ తన మార్క్‌ను చాటుకున్నారని తెదేపా నేతలు అంటున్నారు.

## వైసీపీ అరాచక పాలనకు కాలం చెల్లింది: వేగేశన



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం మీ మాట-నా బాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం 24, 28వ వార్డులో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర,చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు కాలం చెల్లిందని రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెపుతారన్నారు. ప్రజలు అంతా తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీ సంకిర్ణ ప్రభుత్వం కోరుకుంటున్నారని ప్రజలలో వైసిపి ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైందని రాబోయే రోజులో వైసీపీ ప్రభుత్వం పతనము అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాత్రి అజెండా కాపీ ఇచ్చి ఉదయం ఆమోదించమంటే ఎలా...?

**మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు ఆవేదన**





కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ బడ్జెట్‌కు సంభందించి రాత్రి అజెండా పేపర్ ఇచ్చి ఉదయం ఆమోదించమంటే ఎలా అని వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్ దేవకి రాజీవ్‌లు ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న వాళ్ళకే బడ్జెట్ గురించి తెలుసుకోవాలంటే 2,3 రోజులు సమయం పడుతుందని ఇక చదువులేని వారి పరిస్థితి ఏమిటన్నారు. పులి శాంతి మాట్లాడుతూ అజెండా రూపొందించే సమయంలో ముందుగా కౌన్సిలర్లకు తెలియజేయాలని ఎన్నిసార్లు కోరినా చెప్పక పోవడం ఆంతర్యమేమిటన్నారు. అనంతరం సమావేశం నుండి శాంతి, రాజీవ్, దీప, నాగమ్మలు బయటికి వెళ్లిపోయారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి 16 కోట్ల 35 లక్షలు ఆదాయం, 15 కోట్ల 55 లక్షలు ఖర్చుతో బడ్జెట్ అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. గత ఏడాది బడ్జెట్‌లో ఆదాయం 14 కోట్లు ఉండగా ఈ ఏడాది 15.32 కోట్లు రావచ్చని తెలియజేశారు. బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రివంగా ఆమోదించారు. సమావేశంలో కమీషనర్ డివిఎస్ నారాయణరావు, మేనేజర్ ప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అన్నాని కలిసిన నూతన కమీషన్ శ్రీనివాసరావు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా నాయుడుపేట నుండి గిద్దలూరు కమిషనర్‌గా బదిలీపై వచ్చి నేడు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఉయ్యాల శ్రీనివాసరావు గిద్దలూరు నియోజవర్గ శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు నివాసానికి చేరుకుని మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉప్పుమాగులూరు గ్రామంలో పల్లె పల్లెకు హనిమి రెడ్డి అన్న

బల్లికురవ, మేజర్ న్యూస్: బల్లికురవ మండలంలో బుధవారం ఉప్పుమాగులూరు గ్రామంలో పల్లె పల్లెకు హనిమి రెడ్డి అన్న కార్య క్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి పానెం చిన్న హనిమిరెడ్డి కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనం తరం గ్రామం లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం,గ్రామ సచివాలయం మరియు కోటవారిపాలెం నందు కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ ఆయన ప్రారంభించారు.తర్వాత భారీ జన సంద్రోహం నడుమ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అడుగడుగునా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగారు.అనంతరం గ్రామంలో జరిగిన సభలో హనిమి రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు చేరువయ్యాయని తెలియజేశారు.వృద్ధాప్య పింఛను మూడు వేలకు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని మరొకసారి గుర్తు చేశారు.అద్దంకి నియోజకవర్గం ఇంకా మరింత అభివృద్ధి చెందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తోడుగా అండగా ఉండి మరొకసారి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని,అద్దంకి నియోజకవర్గంలో హనిమిరెడ్డి అనే నన్ను మీరు మీ కుటుంబ సభ్యులలో ఒకడిగా భావించి వచ్చే ఎన్నికల్లో మీ పూర్తి మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చి అఖండ మెజార్టీతో అద్దంకి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,మండల నాయకులు కట్టా సుధాకర్,కల్లి ప్రసాద్ రెడ్డి,ఏల్చూరి రవీంద్ర,ధూళిపాళ్ల రామయ్య, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.





# టీడీపీ ఇంచార్జ్ ముత్తుములను మర్యాద పూర్వకంగా కలిసిన తురిమెళ్ళ మైనార్టీ నాయకులు

గిద్దలూరు, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ని కంభం మండలం, తురిమెళ్ళ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముత్తుముల వారితో కాసేపు మాట్లాడి రాబోయే ఎన్నికల్లో మైనారిటీ సోదరులంతా ఐక్య మత్యంగా తెలుగుదేశం పార్టీ మద్దతుగా నిలవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో తురిమెళ్ళ గ్రామ పంచాయతీకి చెందిన మైనార్టీ నాయకులు షేక్ రసూల్, కండక్టర్ ఖాసీం వలి, షేక్ ఖాసీం వలి, నీరుకంటి ఖాసీం వలి, గోపానిపల్లె ఖాసీం వలి, షేక్ తంగేళ్ళ, చిన్న మస్తాన్, గోపానిపల్లె ఖాసీం వలి మరియు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నబోయిన అరుణ కుమారి, చెన్నబోయిన రామకృష్ణ యాదవ్, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దూదేకుల నరసింహులు స్థానిక టీడీపీ నాయకులు చింతంరెడ్డి పెద్ద బుడ్డారెడ్డి, తిరుమలరెడ్డి, పర్వత మహేశ్వర రెడ్డి, మార్తాల కొండారెడ్డి, నంద్యాల నాగిరెడ్డి, గానుగపెంట రామయ్య, చింతంరెడ్డి నారాయణరెడ్డి, దూదేకుల మౌలాలి, పర్వత నాగిరెడ్డి, మండ్ల శ్రీనివాసులు, దూదేకుల హుస్సేన్, చెన్నబోయిన మురళీకృష్ణ, బాలకృష్ణ, చింతంరెడ్డి సుబ్బారెడ్డి మరియు ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరిరావు, కర్నాటి రామసుబ్బారెడ్డి, బీసీ నాయకులు కూసుమాల మహానంది యాదవ్, మాజీ సర్పంచులు బోధనబోయిన గోపాల కృష్ణ, వలపనూరి ప్రసాద్, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మందగిరి రంగస్వామి, నంది శ్రీను, తాటగిరి ప్రభాకర్, మండల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రెడ్డి సంఘం తరపున ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం





మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రజలకు దగ్గరగా ఉండి ఎన్నో సేవలు చేసి ప్రజల చేత మన్ననలు పొంది, మన జిల్లా కలెక్టర్ చే ఉత్తమ అవార్డులు పొందినటువంటి మన రెడ్డి సోదరులు త్రిపురాంతకేశ్వర ఆలయం ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, మార్కాపురం జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖర్ రెడ్డి,వేములకోట పంచాయతీ విఆర్ఓ చింతగుంట సుబ్బారామిరెడ్డి ,దరిమాడుగు సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా వారి నివాసం దగ్గరికి వెళ్లి రెడ్డి సంఘం తరపున సన్మానించారు. ఇలాంటి ఎన్నో సేవలు ప్రజలకు అందించి ఇంకా ఉన్నత పదవులకు చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి , ఆర్.వి సుబ్బారెడ్డి గోరంట్ల చిన్న వెంకటరెడ్డి ,వెన్న వెంకట్ రెడ్డి ,టౌన్ అధ్యక్షుడు తిరుమలరెడ్డి వెంకట రామిరెడ్డి ,మండల అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి ,కందుల బల రాం రెడ్డి ,రావిచించిరెడ్డి .బత్తుల పుల్లారెడ్డి, రెడ్డి సోదరులు పాల్గొన్నారు.





# రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు తొలగింపు

బల్లికురవ, మేజర్న్యూస్: భాష రమ్యం సేవే గమ్యం నినాదంతో సొంత గ్రామాలకు ఎంతో కొంత సేవ చేయాలని లక్ష్యంతో కొందరు యువకులు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఏర్పాటుచేసి గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని వల్లపల్లి గ్రామం నుండి వరపర్లకు వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగి రోడ్డు పైకి రావడంతో వాహన చోదకులు పొలాలు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లను తొలగించేందుకు వల్లాపల్లి గ్రామానికి చెందిన పత్తిపాటి వెంకటరావు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) నాట్స్ ప్రెసిడెంట్ నూతి బాపయ్య చౌదరి,నోట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మాదాల రాజేంద్ర బాబు దృష్టికి సమస్యను తీసుకువెళ్లాడు. దీంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో మన గ్రామం మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఐదు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపుల ఉన్న చిల్లా చెట్లను పూర్తిగా తొలగించారు. దీంతో వాహన చోదకులు గ్రామస్తులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాల సాంబయ్య, మందలపు సుధాకర్, బొలినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాజుకు ఘన సత్కారం

మార్కాపురం, మేజర్న్యూస్: మార్కాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా ఇటీవల కాలంలో నియమితులైన మార్కాపురం పట్టణ పారిశ్రామిక వాడకు చెందిన వేశపోగు రాజును మార్కాపురం పట్టణంలోని ఆమ్ ఆద్మీ డివిజన్ కార్యాలయం నందు మంగళవారం దళిత నేతల ఆధ్వర్యంలో పూలమాలలతో, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, వారంతా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాజు మొదటి నుండి కార్మిక సంఘాలతోపాటు, దళిత ఉద్యమాలలో సైతం చురుకుగా పాల్గొంటూ ప్రతి ఒక్కరికి సుపరిచితులు. అలాంటి వ్యక్తికి డైరెక్టర్ పదవి రావడం ఎంతో సంతోషమని వారంతా ప్రశంసించారు. అనంతరం ఇలాంటి ఉన్నత పదవులు భవిష్యత్తులో మరెన్నో సాధించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వేశపోగు సుదర్శన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూదాల సురేష్, కమల్, ప్రదీప్, వేశపోగు దయాకర్, కొమ్ము నవీన్, సింగపోగు పోలయ్య, శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# పిచ్చికుక్క స్వైర విహారం

## - గాయపడ్డ వ్యక్తి

బల్లికురవ, మేజర్న్యూస్: మండల కేంద్రమైన బల్లికురువలో బుధవారం పిచ్చికుక్క సైర విహారం చేయడంతో నలుగురుపై దాడి చేసి గాయపరిచిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బల్లికురవ నాలుగు రోడ్ల కూడాల్లో బుధవారం ఉదయం టీ తాగేందుకు వచ్చిన కొత్తపాలెం గ్రామానికి చెందిన తానికొండ ఏసుబాబుపై పిచ్చి కుక్క దాడి చేసి గాయపరిచింది. అనంతరం నక్కబొక్కలపాడు గ్రామంలో అడిగోప్పల వెంకట నరసమ్మను గాయపరిచి గోగినేని శ్రీనివాసరావు ఇంటి ఆవరణలో కట్టేసి ఉన్న దూడపై దాడి చేసి గాయపరిచింది. మరో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వీరిపై దాడి చేసి గాయపరచడంతో ప్రజలు బయటికి రావాలంటేనే హడలిపోయారు.అనేక గ్రామాలలో వీధి కుక్కలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. వాటి పుణ్యమాని ప్రతినిత్యం ఒకరిద్దరు గాయపడుతూనే ఉన్నారు.రాత్రి వేళల్లో మేకలు గొర్రెల పై వీధి కుక్కలు దాడి చేసి చంపుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి సమస్య వెంటాడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. బల్లికురవ, కొత్తపాలెం, నక్కబొక్కలపాడు, అంబడిపూడి, చెన్నుపల్లి, కొప్పెరపాడు, మల్లయ్యపాలెం, ముక్తేశ్వరం, వైదన తదితర గ్రామాల్లో వీటి ప్రభావం అధికంగా ఉంది. ప్రధాన రహదారులుతో పాటు వీధుల్లోనూ గుంపులు గుంపులుగా సంచరిస్తూ చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా దాడులు చేస్తున్నాయి. రేయింబవళ్ళు రోడ్ల వెంట సంచరిస్తుండడంతో ద్విచక్ర వాహనచోదకులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఆటపాటల్లో మునిగి చిన్నారులు ఎక్కడ కుక్కల బారిన పడతారనే భయాందోళనలతో తల్లిదండ్రులు హడలిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి గ్రామాల్లో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.





